RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 140 | ఆదివారం, 08 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## కేసీఆర్‌తో తెలంగాణ తల్లి విగ్రహం రూపంపై చర్చ జరగలేదు

- ప్రభుత్వం తరపున మర్యాదపూర్వకంగా ఆహ్వానించినట్లు వెల్లడి
- విగ్రహావిష్కరణకు వస్తారా? లేదా? ఆయన ఇష్టమని వ్యాఖ్య
- ఈ నెల 9న సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



## కొత్త రకం సైబర్ స్కామ్..

అప్రమత్తత ప్రకటించిన తెలంగాణ పోలీసులు!

- పార్సిల్ వచ్చిందంటూ ఫోన్లు..
- డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరింపులు
- కేసులు, సెక్షన్లు అంటూ పెద్ద ఎత్తున డబ్బు వసూలు
- అప్రమత్తం చేసిన తెలంగాణ పోలీసులు



## తెలంగాణలో ఆర్థిక సంక్షోభం రాబోతుందంటూ కేంద్రమంత్రి హెచ్చరిక

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కిషన్ రెడ్డి మండిపాటు
- ప్రస్తుత పరిస్థితుల్లో హామీలను అమలు చేసే పరిస్థితి కూడా లేదన్న కేంద్రమంత్రి
- అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతు భరోసా ఎక్కడ? అని ప్రశ్న
- రైతు భరోసాకు సంక్రాంతి డెడ్ లైన్ విధిస్తున్నట్లు వెల్లడి
- ఆ తర్వాత కాంగ్రెస్ నేతలను రోడ్లపై తిరగనివ్వమని అల్టిమేటం




## కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

- నల్గొండలో విరుచుకుపడిన రేవంత్ రెడ్డి
- గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదని వ్యాఖ్య
- కేసీఆర్ ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారని విమర్శ
- గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలారని ఆగ్రహం



## గూగుల్ మ్యాప్స్‌ను నమ్ముకుని గోవాకు..

- అడవిలోకి వెళ్లిపోయిన కుటుంబం..
- బీహార్ నుంచి గోవాకు బయలుదేరిన కుటుంబం
- కర్ణాటకలోని భీమ్‌గఢ్ వైల్డ్‌లైఫ్ జోన్‌లో 7 కిలోమీటర్ల లోపలికి
- మొబైల్ నెట్‌వర్క్ లేకపోవడంతో అక్కడే చిక్కుకుపోయిన వైనం
- క్రూరమృగాల భయంతో కారు లాక్ చేసుకుని రాతంత్రా అందులోనే
- తెల్లవారాక వెనక్కి వచ్చి పోలీసులకు సమాచారం
- గ్రామస్థుల సాయంతో రక్షించిన పోలీసులు



## రేవంత్ సర్కార్‌కు అప్పటివరకే డెడ్‌లైన్.



- రేవంత్ రెడ్డి సర్కారుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డెడ్ లైన్ విధించారు.
- సంక్రాంతి పండుగ వరకే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డెడ్ లైన్ అని..
- ఆ తర్వాత కాంగ్రెస్ నేతలను గల్లీల్లో తిరగనివ్వమని బండి సంజయ్ హెచ్చరించారు.
- ఎక్కడికక్కడ నిలదీస్తామని తెలిపారు.
- ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలకు పూర్తిగా మోసం చేశారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి అధికారం దక్కేలా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## జై షా స్థానంలో ఆసియా క్రికెట్ మండలికి కొత్త అధ్యక్షుడు!

- ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన షమ్మీ సిల్వా
- ఏసీసీ ఫైనాన్స్ అండ్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన షమ్మీ
- ఏసీసీకి నాయకత్వం వహించడం గొప్ప గౌరవమన్న షమ్మీ



## తెలంగాణలో మరోసారి భూకంపం

- తెలంగాణలో మరోసారి భూకంపం వచ్చింది.
- డిసెంబర్ 04వ తేదీన ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం సంభవించగా..
- సరిగ్గా మూడు రోజుల తర్వాత మరోసారి భూప్రకంపనలు రావటంతో.. జనాలు బెదిరిపోయారు.
- ఈసారి మహబూబ్‌నగర్ జిల్లాలోని దాసరిపల్లి కేంద్రంగా నమోదైన భూకంపం..
- రిక్టారు స్కేలుపై 3.0గా నమోదైనట్టు అధికారులు తెలిపారు.
- భూమి లోపల సుమారు 10 కిలోమీటర్ల లోతన ఈ భూకంపం వచ్చినట్టు అధికారులు తెలిపారు.



# సంపాదకీయం

## ఈ వివాదాలకు అంతమెక్కడ?

చాలా చట్టాల రూపకల్పనను నేను మొదటి నుంచి చివరివరకు పర్యవేక్షించడం జరిగింది. ముసాయిదా బిల్లు చిన్నదిగా, స్ఫుటంగా, స్పష్టంగా ఉండాలని న్యాయమంత్రిత్వ శాఖ న్యాయశాస్త్ర నిపుణులకు గట్టిగా సూచించేవాణ్ణి. 'ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం%–%1991' నా ప్రమేయమున్న చట్టాలలో ఒకటి. అది చాలా చిన్న చట్టం. 8 సెక్షన్లు మాత్రమే అందులో ఉన్నాయి. ఆ చట్టానికి ఒక లక్ష్యమున్నది. ఆ లక్ష్యం స్ఫుటంగా ఉన్నది: ఆగస్టు 5, 1947న ఒక ప్రార్థనాస్థలం మతపరమైన స్వభావాన్ని స్తంభింపజేయడం అంటే యథాతథంగా ఉండేలా చేయాలని నిర్దేశించింది. ఆ చట్టం చాలా స్పష్టంగా ఉంది. 'అయితే'లు, 'అయినా'లు, 'కానీ' లకు లేదా అయినప్పటికీ' ఇత్యాది మినహాయింపులు, అభ్యంతరాలకు తావివ్వనిదిగా ఉన్నది. మరీ ముఖ్యంగా ఆ చట్టం పూర్తిగా 'పక్షపాత రహితం'గా ఉన్నది. పూర్వ భావనలు, అవిచారితాభిప్రాయాలను ప్రోత్సహించేదిగా లేదు. ఆ చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 4 (1)ని ప్రతి ఒక్కరూ చదవాలని నేను కోరుతున్నాను. సెక్షన్ 3: ప్రార్థనా స్థలాల మతపరమైన స్వభావాన్ని మార్చడంపై నిషేధం. ఒక మతపరమైన ప్రార్థనా స్థలం లేదా మతపరమైన ప్రార్థనా స్థలంలోని ఒక విభాగాన్ని వేరే మతానికి లేదా అదే మతానికి చెందిన వేరే సంప్రదాయానికి చెందిన ప్రార్థనా స్థలంగా ఎవరూ మార్చకూడదు. సెక్షన్ 4: ఒక ప్రార్థనాస్థలం మతపరమైన స్వభావాన్ని మార్చడానికి సంబంధించి అన్ని అప్పీళ్లు, దావాలు లేదా ఇతర న్యాయవిచారణ కార్యకలాపాలు చట్టం ప్రారంభమైన తరువాత ముగుస్తాయి. తాజా అప్పీళ్లను దాఖలు చేయడం అనుమతించడబదు. ఆగస్టు 15, 1947న ఒక ప్రార్థనాస్థలం మతపరమైన స్వభావం ఎలా ఉన్నదో, ఆ రోజున ఉన్న రీతిలోనే కొనసాగుతుంది. అయితే (అయోధ్యలో ఉన్న) రామజన్మభూమి%–%బాబ్రీ మసీదుగా దేశ ప్రజలకు సుపరిచితమైన ప్రార్థనా స్థలాన్ని మాత్రం ఈ చట్టం నుంచి మినహాయించారు. ఆ ప్రార్థనా స్థలంపై అప్పటికే సుదీర్ఘకాలంగా న్యాయ వివాదం కొనసాగుతుండడమే ఆ మినహాయింపునకు కారణం ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం లక్ష్యం, ఉద్దేశం, స్ఫూర్తి, పరిధికి విస్తృతంగా ప్రజామోదం లభించింది. సామాన్య విద్యావంతులు, న్యాయశాస్త్ర నిపుణులు ఆ చట్టాన్ని హర్షామోదాలతో స్వాగతించారు. ఆ చట్టం తన లక్ష్యాన్ని సాధించిందని నేను అభిప్రాయపడుతున్నాను. వివిధ ప్రార్థనా స్థలాలకు సంబంధించిన పలు వివాదాలపై ఎటువంటి జగడాలు లేకుండా మూడు దశాబ్దాల పాటు ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయి. ఒక దేవాలయం ఒక దేవాలయంగా ఉండాలని, ఒక మసీదు ఒక మసీదుగా ఉండాలని, ఒక చర్చి ఒక చర్చిగా ఉండాలని, ఒక గురుద్వారా ఒక గురుద్వారాగా ఉండాలని, ఇంకా ఇతర మతాల ప్రార్థనా స్థలాలు ఆగస్టు 15, 1947న ఎలా ఎలా ఉన్నాయో అలాగే యథాతథంగా ఉండాలనే విషయాన్ని దేశ పౌరులు చాల వరకు అంగీకరించారు. దురదృష్టవశాత్తు ప్రార్థనా స్థలాల (కొత్త నిబంధనలు) చట్టం అమలవుతున్న తీరు తెన్నులపై సమగ్ర సమాచారం లేదు. %ూ=×ూవీ% పార్లమెంటు కార్యకలాపాల పరిశోధనా సంస్థ)ను వాకబ్ చేయగా ఆ చట్టం కింద జరిగిన అరెస్టులు, విధింపబడిన శిక్షల గురించి పార్లమెంటులో మూడు సందర్భాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు నాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం చప్పిడి సమాధానాలు మాత్రమే ఇచ్చిందని తెలియజేసింది. మొత్తం మీద కేంద్రంలో వరుసగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఆ చట్టం పనిచేస్తున్న తీరుపై నిరపాయకరమైన నిరక్ష్యం చూపారని చెప్పవచ్చు. న్యాయస్థానాలు రంగప్రవేశం చేశాయి. అక్టోబర్ 28, 2020న దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ఒక రిట్ పిటిషన్ దాఖలయింది. ప్రార్థనాస్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం%–%1991లోని సెక్షన్లు 2, 3, 4 సెక్షన్లను నిష్ప్రయోజనకరమైనవిగాను, రాజ్యాంగవిరుద్ధమైనవిగాను ప్రకటించాలని ఆ రిట్ పిటిషన్ విజ్ఞప్తి చేసింది. పిటీషన్‌దారు అందుకు చూపిన కారణమేమిటి? అనాగరిక దురాక్రమణదారులు న్యాయసమ్మతం కాని రీతిలో 'ప్రార్థనా స్థలాల'ను తమవిగా చెల్లబాటు చేయడానికి ప్రయత్నిస్తున్నందున 1991 చట్టంలోని 2, 3, 4 సెక్షన్లను రద్దు చేయాలి. ఇదీ ఆ పిటీషనర్ వాదన. సెక్షన్ 3, సెక్షన్ 4 ఆ చట్టంలోని కీలక భాగాలు. అవి లేకుంటే ఆ చట్టంలో ఏమీ ఉండదు. అది అసలు అనవసరం. భారత రాజ్యాంగం అధికరణలు 14, 15, 21, 25, 26, 29ని ఆ రెండు సెక్షన్లు ఉల్లంఘిస్తున్నాయనే వాదనతో సుప్రీంకోర్టులో సెక్షన్ 3, సెక్షన్ 4ను సవాల్ చేశారు. ఆ 'ప్రార్థనా స్థలాలు' అనాగరిక దురాక్రమణ దారులు చట్టవిరుద్ధంగా స్వాయత్తం చేసుకున్నవని పిటీషనదారు పేర్కొనడం గమనార్హం. ఏ మత ప్రజల తరపున తాను ఈ పిటిషన్ దాఖలు చేసింది, ఏ మత సమూహాన్ని లక్ష్యంగా చేసుకుని ఆ పిటీషన్‌ను వేసింది కూడా పిటీషన్‌దారు స్పష్టంగా పేర్కొన్నాడు. మరింత స్పష్టంగా చెప్పాలంటే 'హిందువుల, జైనుల, బౌద్ధుల, సిక్కుల' మత ప్రదేశాలను చట్టబద్ధంగా ఆయా మతస్థులకు పునరుద్ధరించాలని ఆ పిటీషన్‌దారు అభ్యర్థించాడు. అక్టోబర్ 28, 2020 నుంచి ఆ రిట్ పిటీషన్ పెండింగ్‌లో ఉన్నది. 2023లో సుప్రీంకోర్టు ఒక స్పెషల్ లీవ్ పిటీషన్ (ఎస్ఎల్‌పి)ను విచారణకు స్వీకరించింది. వారణాసిలోని అంజుమన్ ఇంతెజామియ మసీద్ నిర్వహణా కమిటీ ఆ పిటిషన్‌ను దాఖలుచేసింది. ఆగస్టు 3, 2023న అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఒక ఆదేశాన్ని ఆ ఎస్ఎల్‌పి సవాల్ చేసింది. జ్ఞాన్‌వాపి మసీదు ఉన్న స్థలాన్ని సర్వే చేయాలని భారత పురావస్తు శాఖ (ఎఎస్ఐ)ను జిల్లా జడ్జి ఆదేశించారు. ఈ ఆదేశానికి వ్యతిరేకంగా వారణాసిలోని అంజుమన్ మసీదు నిర్వహణదారుల అప్పీల్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టి వేసింది. హైకోర్టు నిర్ణయాన్ని అంజుమన్ మసీదు నిర్వహణదారులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

# ఆ దాడులపై మౌనం ఎందుకు?

ఇటీవల కాలంలో రెండు అంశాలు నన్ను, ఈ దేశంలో లౌకిక తత్వం వర్ధిల్లాలని కోరుకుంటున్న అనేక మందిని విచలితులని చేశాయి. ఒకటి సంఘ్ పరివారీయులు అజ్మీర్ దర్గాపై కేసు వేయడం, రెండవది%–% బంగ్లాదేశ్‌లో హిందూ మత మైనారిటీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఫాసిస్ట్ దాడులపై సంఘ్ పరివారీయులు తప్ప లౌకిక వాదులు గానీ, మత మైనారిటీ హక్కుల రేకేదారులు గాని ఎవరూ స్పందించకపోవడం. రాజస్థాన్‌లో అజ్మీర్ పట్టణంలో 13 వ శతాబ్దంలో నివసించిన మొయినుద్దీన్ ఛిస్తి స్మారకార్థం నిర్మించిన దర్గా అన్ని మతాల ప్రజలకు ఒక దర్శనీయ స్థలం. సూఫీ ఋషి మొయినుద్దీన్ ఛిస్తీ అనంతరం ఆయన శిష్యులు సూఫీయిజాన్ని ప్రచారం చేస్తూ దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించారు. సూఫీయిజం ప్రేమను, సామరస్యాన్ని, సోదర భావాన్ని బోధించే ఒక కల్ట్. అందుకే సూఫీ ఋషుల బోధనలు, సూఫీ సాహిత్యం, సూఫీ భక్తి గీతాలు అన్ని మతాల ప్రజలను ఆకర్షించాయి. వారు మరణించిన తర్వాత ఆయా ప్రాంతాలలో దర్గాలు వెలసి అన్ని మతాల ప్రజలకు దర్శనీయ స్థలాలుగా మారినాయి. జహంగీర్ పీర్ దర్గా, జాన్ పాడ్ దర్గా, పహాడీ షరీఫ్ దర్గా, నిర్మల్ ఘాట్ రోడ్డు మొదట్లో ఉన్న షేక్ సాబ్ దర్గా లాంటివి అనేకంగా తెలంగాణ వ్యాప్తంగా వెలసిన సూఫీ దర్గాలకు హిందువులు, ముస్లింలు, ఇతర మతస్థులు వెళ్ళి మొక్కులు తీర్చుకోవడం చూస్తూనే ఉన్నాము. నిర్మల్ దగ్గర సూఫీ నగర్ పేరుతో దర్గా వద్ద ఒక ఊరు కూడా వెలిసింది. ఈ సహజీవన సంస్కృతే 'గంగా జమునా తేహజీబ్'గా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. అజ్మీర్ దర్గా దేశవ్యాప్తంగా అన్ని మతాల ప్రజలకు మంచి ప్రజాదరణ కలిగిన దర్శనీయ స్థలం. ఆజ్మీర్ దర్గాను సందర్శించిన వారి కోరికలు తీరుతాయని అపార నమ్మకం ప్రజల్లో ఉన్నది. ఆజ్మీర్ దర్గాతో నాకు ఉన్న ఒక అనుభవాన్ని గుర్తు చేయాలని అనుకుంటున్నాను. 2010లో తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులు, మరికొంతమంది సభ్యులం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీకి నివేదిక సమర్పించడానికి ఢిల్లీ వెళ్ళాము. ఆ కార్యక్రమం అనంతరం అందరం కలిసి అజ్మీర్ దర్గా వెళ్ళాము. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే అజ్మీర్ దర్గా మళ్లీ సందర్శిస్తామని మాలో కొందరు మొక్కుకున్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే సంఘం సభ్యులందరూ మళ్ళీ వెళ్ళి తమ మొక్కును చెల్లించుకున్నారు. ఈ దర్గాను సందర్శించి చాదర్ సమర్పించని రాజకీయ నాయకుడు ఈ దేశంలో లేడంటే అతిశయోక్తి కాదు. 13 శతాబ్దంలో అంటే సుమారు 700 ఏండ్ల క్రితం నిర్మించిన అంతటి ప్రజాదరణ కలిగిన ఈ దర్గాను కూడా హిందూ మత ఛాందసులు వదిలిపెట్టలేదు. అజ్మీర్ దర్గా ఒకప్పుడు శివాలయం అని వాదిస్తూ రాజస్థాన్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మదన్ రాథోర్ అజ్మీర్ సివిల్ కోర్టులో కేసు వేసినట్టు, కోర్టు సర్వే నిర్వహించమని ఆదేశాలు జారీ చేసినట్టు వార్తలు చదివి మనసు వికలమయింది. ప్రాచీన భారత ఉప ఖండంలో శైవం, వైష్ణవం మధ్య, వైదిక, బౌద్ధ మతాల మధ్య, మధ్యయుగాలలో హిందు, ఇస్లాం మతాల మధ్య ఘర్షణలు ఉన్నప్పటికీ సమ్మిళిత సహజీవనం ఈ ఉప ఖండంలో శతాబ్దాలుగా కొనసాగుతూ వచ్చింది. ఇస్లాం భారతదేశంలోకి అడుగుపెట్టి సూఫీ ఋషుల ద్వారా దేశంలోని ఇతర ప్రాంతాలకు, తెలంగాణలోకి వ్యాపించింది. తెలంగాణలో ఇది కుతుబ్ షాహిల కాలం కంటే ముందు నుంచి ఉనికిలో ఉన్నది. మిశ్రమ సహజీవన సంస్కృతి హైదరాబాద్ రాజ్యంలో వెల్లివిరిసింది. అందుకు ఉదాహరణ తెలంగాణలో ఘనంగా జరిగే మొహర్రం ఉత్సవాలు. గత యుగాలలో మన దశంలోని వివిధ రాజ్యాల పాలకులు.. హిందువులైనా, ముసల్మాన్‌లైనా.. మతతత్వాన్ని అమలు చేసి ఉండవచ్చు. వైదిక మతాన్ని ఆశ్రయించిన హిందూ రాజులు బౌద్ధ, జైన ఆలయాలను శైవ, వైష్ణవ ఆలయాలుగా మార్చినట్టు చరిత్రకారులు అనేకం గుర్తించారు. తిరుమల బాలాజీ మందిరం ఒకప్పుడు బౌద్ధ ఆరామమని విశ్లేషిస్తూ పుస్తకాలు కూడా ప్రచురితమయినాయి. అట్లాగే ముస్లిం పాలకులు కూడా హిందూ ఆలయాలను కూల్చి, లేదా వాటి పక్కనే మసీదులు కట్టి ఉంటారు. విగ్రహాలను ధ్వంసం చేసి ఉంటారు. కానీ ప్రజలు మాత్రం కలిసి మెలసి జీవించారు. తిరుమల వేంకటేశ్వరుని గుడి తమదేనని బౌద్ధులు కేసు వేస్తే ఎలా ఉంటుంది? తిరుమల గుడిని బౌద్ధులకు అప్పగిస్తారా? ఆదిలాబాద్ జిల్లాలో జైనద్ లో ఉన్న ఒకప్పటి జైన దేవాలయం హిందూ దేవాలయంగా మారింది. ఊరి పేరులోనే జైనం కనిపిస్తున్నది. ఈ దేవాలయంపై జైనులు కేసు వేస్తే జైనులకు అప్పగిస్తారా? రాచరిక వ్యవస్థలో చరిత్రలో జరిగిన అనేక తప్పిదాలను ఈ రోజు తిరగదోడుతూపోతే ఈ దేశంలో మత సామరస్యత చెదిరిపోయి మత వైషమ్యాలు పెచ్చరిల్లి పోవా? ఆజ్మీర్ దర్గా కేసుపై ఎంఐఎం అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు, మత మైనారిటీల హక్కుల కోసం గొంతు చించుకొని మాట్లాడే అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ 'ఇది దేశాన్ని అస్థిరపరచే చర్య' అన్నాడు. ఇప్పుడు మనం ప్రజాస్వామ్య యుగంలో ఉన్నాము. దేశానికి ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాము. భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగ స్ఫూర్తి. మతాచరణ మన వ్యక్తిగతం, రాజ్యాంగాచరణ సామాజికం చేసుకోవలసిన అత్యవసర పరిస్థితి ఇప్పుడు దేశంలో నెలకొని ఉన్నది. ఇక రెండవ అంశంలోకి వెళితే.. మన పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో మత మైనారిటీలైన హిందువులపై, హిందూ దేవాలయాలపై కొన్ని నెలలుగా ఇస్లాం మతతత్వవాదుల దాడులు జరుగుతున్న వార్తలు దేశాన్ని కుదిపివేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువుల మీద, హిందూ దేవాలయాల మీద మెజారిటీ ఇస్లాం మతతత్వం పేట్రేగిపోయి దాడులు చేస్తుంటే ఈ దేశంలో ఉన్న లౌకికవాదులు, మైనారిటీ హక్కుల రేకేదారులు ఎందుకు మాట్లాడరు? దాడులను ఎందుకు ఖండించరు? అన్న ప్రశ్నలు నా లాంటి వారిని కలచి వేస్తున్నది. అక్కడి మైనారిటీ హిందువుల మీద దాడులను ఖండించే బాధ్యతను సంఘ్ పరివారానికే వదిలిపెడితే ఈ దేశంలో లౌకిక వాదం ఎట్లా నిలబడుతుంది? మెజారిటీ మతతత్వం ఫాసిజానికి దారి తీస్తున్న వాదనతో ఏకీభావం కలిగిన వాళ్ళు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, ఇజ్రాయిల్, సిరియా, ఆఫ్రికా తదితర దేశాలలో మత మైనారిటీలపై (ఏ మతస్థులైనా) జరిగే ఫాసిస్టు దాడులకు ఇక్కడ లౌకిక వాదులు స్పందించకపోతే లౌకిక వాదం ఎట్లా నిలబడుతుంది? సంఘ్ పరివార్ భావ ప్రచారానికి లోను కాకుండా ఈ దేశ యువతను కాపాడుకోవడం ఎట్లా? ఈ దేశంలో ముస్లిం మత మైనారిటీల హక్కుల గురించి పార్లమెంట్‌లో, పార్లమెంట్ బయట గొంతు చించుకొని అరిచే అసదుద్దీన్ ఒవైసీ బంగ్లాదేశ్‌లో మత మైనారిటీలపై జరిగే దాడులను కూడా అంతే తీవ్రంగా ఖండించాలి కదా! ఆజ్మీర్ దర్గా కేసు దేశాన్ని అస్థిర పరుస్తుందని సరిగ్గానే ఆవేదన వ్యక్తం చేసిన అసదుద్దీన్ కు బంగ్లాదేశ్‌లో మత మైనారిటీలపై దాడులను ఖండించడానికి మాటలు రావెందుకు? రాహుల్ గాంధీ, ఇతర లౌకిక పార్టీల నాయకులు స్పందించరెందుకు? హక్కుల సంఘాల వారు మౌనం వీడరెందుకు? పాలస్తీనా సంఘీభావ కవిత్వం రాసే కవులు, హిందూ మతతత్వ ఫాసిజాన్ని వ్యతిరేకిస్తూ రచనలు చేసే రచయితలు, కవులు స్పందించరెందుకు? మనం అన్ని రకాల మత తత్వాలను వ్యతిరేకించాలి కదా! దేశంలో మతతత్వ ఫాసిజం ప్రబలకుండా చూడవలసిన బాధ్యత ప్రజాస్వామ్యాన్ని, సమాజ హితాన్ని కోరుకునే ప్రజలదే. ఇవ్వాళ్ళ మనం అన్ని రకాల మతతత్వాలకు వ్యతిరేకంగా నిలబడవలసిన అవసరం ఏర్పడింది.

సంఘ్ పరివారం తయారు చేసి వదులుతున్న నేరేటివ్స్ ఈనాటి యువతరాన్ని, మధ్య తరగతి మేధావి వర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వారిని లౌకిక భావనల నుంచి దూరం చేస్తున్నది. అదే సమయంలో సంఘ్ పరివార్ నేరేటివ్స్‌కి కౌంటర్ నేరేటివ్స్ తయారు చేయడంలో దేశంలో లౌకిక వాదులు విఫలమవుతున్నారు. అన్ని రకాల మత తత్వాలను వ్యతిరేకించకుండా కేవలం మెజారిటీ మత తత్వం పేరిట హిందూ మతతత్వాన్ని మాత్రమే వ్యతిరేకిస్తే ఈ దేశంలో లౌకికవాదాన్ని కాపాడుకోలేము. ఇక్కడ లౌకికవాదుల నుంచి తప్పిదాలు జరుగుతున్నాయని నా భావన. లౌకిక వాదులు తమ పాక్షిక వైఖరిపై పునర్విచారణ చేసుకోవడం అవసరం. లేనట్లైతే దేశంలో లౌకిక తత్వం బలహీన పడుతుంది. మతతత్వ ఫాసిస్టు శక్తులు వేళ్లూనుకుంటాయి. ప్రధాన తెలుగు పత్రికలు బంగ్లాదేశ్ పరిణామాలపై సంపాదకీయాలు రాయడం హర్షించదగినది. అయితే లౌకిక వాదులు ఇంకా మౌనం వహించడం మాత్రం బాధిస్తున్నది.

# అభివృద్ధికి అవినీతి గ్రహణం

స్వాతంత్ర్యానతరం స్వపరిపాలనలో హక్కుగా పొందే సేవలకు ప్రజలు తెలియక, పనిపూర్తయిన తరువాత అధికారికి ఏదో ఒక కానుకను ఇచ్చేవారు. అది ఒక ఆనవాయితీగా మారింది. మీరు హక్కుగా పొందే సేవలకు మేము ఏమీ ఆశించకుండా పనిచేయాలని, దానికి ప్రభుత్వం నుండి జీతాలు పొందుతున్నామని అధికారులు ప్రజలకు ఎప్పుడూ చెప్పలేదు. రానురాను అధికారులు కానుకలు తీసుకోవడం తమ హక్కుగా భావిస్తూవచ్చారు. క్రమంగా ప్రతి పనికి ఆ కానుకలనే లంచం రూపంలో తీసుకోవడం వారికి అలవాటైంది. ప్రజాస్వామ్య పాలనలో మన అభివృద్ధికి ఆ అవినీతే ఆటంకమని తెలుసుకోలేక సతమతమవుతున్నాం. పాలనలో అవినీతిని అరికట్టడం పెద్ద సవాల్. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే గాని అవినీతిని అరికట్టడం సాధ్యం కాదు. అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు ఒకనాడు తమ పాలనా వ్యవస్థల్లో అవినీతిపై యుద్ధం చేసినవారే. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సొమ్ముతోనే ప్రభుత్వాలు నడుస్తాయి. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులను అభివృద్ధికి, సేవలకు, సంక్షేమ సాధనకు నిజాయితీగా ఖర్చు చేస్తే ప్రజలకు ఆ ప్రభుత్వంపై నమ్మకం కలిగి పన్నులు ఆనందంగా చెల్లిస్తారు. ఇప్పుడు ప్రజలకు మన ప్రభుత్వాలపై నమ్మకం సన్నగిల్లింది. అవినీతి రెండురకాలు. ఒకటి రాజకీయనాయకులు, వ్యాపా రస్థులు కుమ్మక్కై జరిపే అవినీతి. ఇది పెద్ద ఎత్తున జరిగే అవినీతి. దీనిలో ప్రజాధనం పెద్ద ఎత్తున రాజకీయనాయకుల, వ్యాపారస్తుల పాలవుతుంది. చిరు అవినీతి%–%అంటే ప్రజలు తమ దైనందిన జీవితంలో మునిసిపాలిటీలో, రెవెన్యూ ఆఫీసులో, పోలీసు స్టేషన్‌లో చెల్లించే లంచాలు. పరిస్థితులు ఎంతగా దిగజారాయంటే సామన్యుడు లంచాన్ని ఒక అదనపు పన్నుగా ఓర్చుకుంటున్నాడు. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రతి పనికి ఒక ధరను నిర్ణయించి ఆ పనులు చేస్తారన్న విషయం తెలిసిందే. ఇది ఒక దురాచారం. సంఘసంస్కర్తలు ప్రజలను చ్కైతన్యపరచి ఎన్నో సాంఘిక దురాచారాలను రూపుమాపారు. అయితే అవినీతిని నిర్మూలించలేకపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అవినీతిని అదుపు చేసేందుకు ఎన్ని కట్టుదిట్టమైన చట్టాలు తెచ్చినా ఆ మహమ్మారిని నిర్మూలించడం సాధ్యపడలేదు. క్రమేపీ అరికట్టడంతో సర్దుకుపోవాలి. పాలనలో అవినీతి వలన జరిగే నష్టాలు అతి ప్రమాదకరమైన ప్రభావం చూపుతాయని ప్రజలకు విశదీకరించాలి. ప్రజలలో అశాంతి, అలజడి, కుంగుబాటుతనం, దొంగతనాలు, అరాచకాలు, హత్యలు, అభద్రతాభావం, ఒకరిపై ఒకరికి అపనమ్మకం, ఈర్ష్యాద్వేషాలు, కపటం, కోపం పెరిగి సామాజిక పతనం సంభవిస్తున్నది. మనం నిర్మించుకున్న వ్యవస్థలపైనే మనకు సందేహం. రాజకీయ నాయకులపై ప్రజలకు నమ్మకం లేకపోతోంది. దీనితో అవినీతి ప్రజల జీవనవిధానంలో ఒక భాగమైపోయింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఎక్కువ శాతం మంది ఉద్యోగస్థులు అవినీతిపరులే. లంచాలకు అలవాటుపడ్డ అధికారులకు వారికి వచ్చే జీతంతో పనిలేదు. వచ్చే లంచాల ముందు వారి జీతం చాలా తక్కువ. వచ్చే లంచాలతో విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి తాము చేయవలసిన ఉద్యోగ బాధ్యతలను, అందివ్వవలసిన ప్రజా సేవలను పూర్తిగా మరచి లేనిదానికీ కానిదానికీ ఏదో ఒక కారణం చూపించి, ప్రతిదానికీ లంచం ఇస్తే గాని పనిచేయని దౌర్భాగ్య పరిస్థితి ఉన్నది. ప్రజలు కూడ గత్యంతరం లేక లంచాలు ఇవ్వడానికి అలవాటు పడ్డారు. ఎవరైనా నిజాయితీగా మెలగాలన్నా, మెలిగే పరిస్థితి లేని సమాజం ప్రస్తుతం ఉంది. పైగా నిజాయితీగా ఉంటే బతకలేనివాడని, చేతకానివాడని సమాజమే నిర్వచిస్తుంది. అవినీతి వలన సమర్థత తగ్గి అసమర్థులు పెరుగుతున్నారు. అవినీతి నిరోధక శాఖ పనిచేస్తున్నప్పటికీ రాజకీయ నాయకుల జోక్యంతోనూ, చట్టాలను నిజాయితీగా అమలు చేయలేక పోవడంవలనా ఉద్యోగులలో మార్పు రావడం లేదు. మరొకవైపు రాజకీయ అవినీతి, అన్ని రకాల ఆర్థిక కుంభకోణాలు మనదేశాన్ని కుంగదీస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన స్వల్పకాలంలోనే స్వాతంత్ర్యం కొరకు పోరాడిన విలువలు కలిగిన నాయకులను ఈ దేశం కోల్పోయి అనుభవం లేని నాయకుల చేతుల్లోకి వెళ్ళి ఇంత పెద్ద దేశాన్ని ఒక మంచి మార్గంలో నడపడం అసాధ్యమవుతున్నది.

## పుష్ప సినిమా చేసిన హత్య ఇది

### బోలెడంత చెడు నేర్పుతున్న నేటి సినిమా!

హీరో అనబడే రౌడి
300 కోట్లు లాగేసుకుని,
దర్శకుడు అనే గారడి వాడు మరో 200 కోట్లు తీసేసుకుని,
తతిమ్మా శాల్తీలన్నీ మరో 100 కోట్లు పంచేసుకుని,
సెట్టింగు లు అమాంబాపతంటూ మరో ?? కోట్లు పిచ్చి లెక్కలేవో చూపించి,
ప్రభుత్వ పెద్దలకు, రాజకీయ నాయకులకు నజరానాలు చెల్లించి,
సినిమా పేరుతో
దౌర్జన్యకరమైన ఈ ముఠా ఇలా
ఓ అయిదారొందల కోట్ల రూపాయలు పంచేసుకుని, తమ బొక్కసాలు నింపేసుకుని
భారీ బడ్జెట్ సినిమా అని,
హాలివుడ్ స్థాయి సినిమా అని
ఊదరగొట్టి,
ఫ్యాన్స్ పేరుతో కొంతమంది పిచ్చోళ్ళను తయారు చేసుకొని,
వాళ్ళే పూనకాలు తెప్పించి,
వాళ్ళే చొక్కాలు చింపించి
ఒక్కరోజులోనో,
మొదటి మూడు రోజుల్లోనో
ఓ 1000–1200 కోట్లో జనం జేబుల్నుంచి డబ్బులు కొట్టేసే పథకాలు రచించే
ఈ అరాచక గుంపు పేరు సినిమా 'పరిశ్రమ'
చలన చిత్రా నికి 'పరిశ్రమ' నే నామకరణం చేసినప్పుడే సినిమా లో ఉండాల్సిన కళా–కథా మాయ మైపోయాయి!
ఇప్పుడొస్తున్న సినిమాల్లో... మరీ పుష్ప లాంటి సినిమాల్లో మచ్చుక్కూడా కథ ఉండదు
మనుషులు అనబడే పాత్రలు బొత్తిగా ఉండవు కళ నేది కలిగ్గాని క్కూడా దొరకదు
వింత వింత వేషాలతో ఆహార్యం
వెకిలి చేష్టలతో నటన
ప్రకృతి వైపరీత్యాలను మించిన విధ్వంసంతో ఫైట్లు
నిండా బూతు పదాలతో సంగీతమే అవసరం లేని పాటలు
అంతకు మించిన వికృత, విశృంఖల చేష్టలతో డాన్సులు
చెవులు చిల్లులు పడిపోయే
ధ్వని కాలుష్యం
ఇలా అంతులేని దోపిడి ని, అరాచకత్వాన్ని కలిపితే ఈనాటి సినిమా అవుతుంది
సినిమా పేరుతో సాగుతున్న అరాచక మే ఇదంతా!

తమిళం, మళయాళం భాషల్లో అప్పుడప్పుడు కొన్నైనా మంచి సినిమాలు వస్తున్నాయి
మన తెలుగు సినిమా చాలా చాలా అధ్వాన్నంగా, అరాచకంగా తయారయ్యింది
ఎటువంటి సామాజిక బాధ్యతా, స్పృహా లేకుండా డబ్బు, కులం, అరాచకం వంటి జాడ్యాలతో కుళ్ళు కంపు కొడుతోంది!

ఒక యాక్టర్ కి వందల కోట్ల రెమ్యూనరేషన్ ఏంటిరా అని అడిగే వాడే లేడు
పైగా ప్రీమియర్ షో లకు వేలం వెర్రిగా వేలు పెట్టి టికెట్లు కొని ఎగబడి మరీ ఇదిగో ఇలా ప్రాణాలు తీసుకుంటున్నారు
ఏం నిదానంగా కొన్ని రోజుల తరవాత సినిమా చూస్తే కొంపలేమైనా మునిగి పోతాయా?

సినిమా పేరుతో...
హీరో, డైరెక్టర్, నిర్మాత, ఎగ్జిబిటర్ గా పిలవబడే
ఈ అరాచక గుంపు– ప్రభుత్వం కలిసి చేసే అనైతిక దోపిడీ సాధనమే నేటి సినిమా
ఈ అరాచకా నికి సహకరించక పోవడం, బలికాకుండా ఉండడమే సగటు సినిమా ప్రేక్షకులు పొందవలసిన చైతన్యం

పిచ్చి సినిమాల కోసం ఎగబడటం మానేయండి!

మంచి సినిమా కోసం
మనమందరం ప్రయత్నించుదాం!!
కుళ్ళు సినిమాల నుండి మన పిల్లలను, కుటుంబాలను కాపాడు కుందాం!!!

– రత్నారావు

## వెలుగులు విరజిమ్మిన ఆ ఇరవైలు

గతం అంటే... అనేకమైన విషయాలు. భవిష్యత్తు లేదా సుదూర సంఘటనలను చూపే ఒక దివ్య దర్పణంబీ అది వర్తమానం యథార్థ స్థితినీ చూపుతుంది. వర్తమానం ఉనికి గతించిన కాలం సమగ్రాకృతి. నాలో నేను, నా భారతదేశం గురించి ఆలోచిస్తూ వర్తమానాన్ని రూపుదిద్దేందుకు ఒకటిగా కలిసిన అనేక గతాల వైపు నా మనో దృక్కులను సారించాను. ఈ అన్వేషణలో మూడు గతించిన దశాబ్దాలు విశిష్టంగా, విలక్షణంగా కనపడ్డాయి. వర్తమాన భారతదేశాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రూపొందించిన ఆ మూడు దశకాలు: 1990లు, 1940లుబీ 1920లు. అసాధారణ రాజకీయ, ఆర్థిక సంఘటనలకు 1990లు కాల వేదిక కాగా కొత్త యుగానికి నాంది పలికిన చరిత్రాత్మక నవోదయాలు 1940ల్లో సంభవించాయి. ఈ రెండు దశకాలతో పోల్చినప్పుడు 1920ల్లో అంత నాటకీయత కనిపించదు. అయినప్పటికీ అవి నవ భారతదేశం ఆవిర్భావాన్ని విస్తృతంగా ప్రభావితం చేశాయి. భారతదేశ ఆధునికతను సృజించి, అభివృద్ధిపరిచిన ఒక కొత్త సంవేదనీయత లేదా రసార్ద్రత ప్రభవించేందుకు ఇరవయో శతాబ్ది మూడో దశకం దోహదం చేసింది. ఇప్పుడు 2020ల్లో ఉన్న మనం, ఒక శతాబ్ది దూరంలో, 1920ల్లో భారతదేశం ఎలా ఉంది, ఏమి చేస్తుందో తెలుసుకోవడం సంతోషప్రదంగానే కాకుండా కొంచెం వినోదకరంగా కూడా ఉంటుంది. 1920 దశకాన్ని మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1920లో గుజరాత్ విద్యాపీఠ్‌ను నెలకొల్పడం, 1930లో మహాత్ముడు ప్రపంచ ప్రసిద్ధ దండియాత్ర నిర్వహించడం మధ్య కుండలీకరణం చేయవచ్చు. అలాగే బిఆర్ అంబేడ్కర్ 1920లో మూక్‌నాయక్ ను ప్రారంభించడం నుంచీ 1932లో పూనా ఒడంబడికపై సంతకం చేయడం మధ్య కాలాన్ని కూడా 1920 దశకంగా చేయవచ్చు. ఆగస్టు 1919లో విక్రమ్ సారాభాయి జననం, 1930లో సివి రామన్ కు భౌతిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం లభించడం మధ్య కాలాన్ని 1920 వ దశకం గా కుండలీకరణం చేయవచ్చు. ఆధునిక భారదేశ ఆధ్యాత్మిక నాయకుల విషయానికి వస్తే తొట్ట తొలుత రమణ మహర్షి 1922లో నెలకొల్పిన రమణాశ్రమం ను ప్రముఖంగా ప్రస్తావించవలసి ఉంది. 1926లో అరవిందుడు దివ్యజీవన ప్రవక్తగా ప్రభవించారు. జాతి మేధా, కళా సంవేదనీయతను తీర్చిదిద్దిన అసాధారణ ప్రతిభావంతులు చిన్న పట్టణాల నుంచి ప్రభవించడం 1920ల్లోనే ప్రారంభమయింది. ప్రపంచ ప్రసిద్ధ ఆధునిక భారతదేశ చిత్ర లేఖనకారుల్లో కొంతమంది చిన్న పట్టణాలలోనే జన్మించారు. ఎఫ్ ఎన్ సౌజా 1924లో గోవాలోని శాలిగావ్‌లో జన్మించారుబీ ఎస్ హెచ్.రాజా 1922లో కక్కాయియాలో పుట్టారుబీ వి ఎస్ గయిటోండె 1924లో నాగపూర్‌లోను, త్యేబ్ మెహతా 1925లో కపాడ్‌వాంజ్ లో జన్మించారు. వీరంతా చిత్రకళలో అసాధారణ ప్రతిభావంతులు. వారు సృజించిన వర్ణ శోభిత చిత్రకళారాజాలు దేశంలోనూ, ప్రపంచమంతటా కళాకృతుల సేకరణ కర్తలను, కళాభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

## కష్టాలలో ఉన్న సాటివారిని ఆదుకోవడమే మానవత్వానికి నిదర్శనం:మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 7:కష్టాలలో ఉన్న సాటివారిని ఆదుకోవడమే మానవత్వానికి నిదర్శనమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా డివిజన్ లోని ఓల్డ్ జైల్ ఖానా వద్ద సెప్టెంబర్ నెలలో టైలరింగ్ షాపులు కాలిపోయిన విషయం తెలిసిందే. కాలిపోయిన షాపుల స్థానంలో నూతనంగా నిర్మించిన షాపులను శనివారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలరింగ్ వృత్తిని జీవనాధారం చేసుకొని జీవనం సాగిస్తున్న 6 కుటుంబాలు షాపులు కాలిపోవడంతో తీవ్ర దుఃఖానికి లోనయిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రమాదం విషయాన్ని ప్రభుత్వం, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరితే వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు అండగా ఉండాలని తాను ఒక్కో కుటుంబానికి 20 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించానని, అదేవిధంగా మేరు సంఘం ఆధ్వర్యంలో కుట్టు మిషన్ లను పంపిణీ చేయడంతో పాటు ఆర్థిక సహాయం కూడా అందించడం పట్ల వారిని అభినందించారు. బాధిత కుటుంబాలకు తిరిగి వారి జీవనాధారం అందించాలని, అందుకు తిరిగి షాపులను నిర్మించుకోవడానికి సహకరించిన వారిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశంసించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు సహాయం అందించకపోగా, షాపుల నిర్మాణానికి ఆటంకాలు కల్పించే ప్రయత్నం చేశారని అన్నారు. తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మేరు సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, వెంకటేష్,నర్సింగ్ రావు, నరేందర్, కృష్ణ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మారేడుపల్లి లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఘనంగా షష్టి మహోత్సవ వేడుకలు..

- షష్టి మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్7: వెస్ట్ మారేడుపల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో శనివారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో జరిగే షష్టి ఉత్సవాలకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం లో జరిగిన స్వామి వారి అలంకరణ, అభిషేకం, యాగం మరియు కళ్యాణం (వల్లీ సేవ) లో పాల్గొన్నారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగదేవతలను కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, ఆలయ ఈవో అరుణకుమారి ,ఆలయ మాజీ చైర్మన్ సి. సంతోష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు దండు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే శ్రీ గణేష్..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 7 : కంటోన్మెంట్ లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. కంటోన్మెంట్ ఆరో వార్డులోని వాహిని నగర్ ( లైన్ 3) లో బోర్ వెల్స్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కంటోన్మెంట్ లోని బస్తీ, కాలనీలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. స్థానికంగా నీటి సమస్య ఉందని కాలని వాసులు గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా... త్వరలో సమస్యను పరిష్కరిస్తానని తమకు హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే కాలనీలో బోర్ వెల్స్ పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భానుక మల్లికార్జున్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి: మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్..

- ప్యాట్నీ సెంటర్ లోని ఎస్ వి ఐ టి కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తలసాని



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 7: కాలేజీ స్థాయి తమ బంగారు భవిష్యత్ కు కీలకం కానున్నడనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ ప్యాట్నీ లోని ఎస్ వి ఐ టి కాలేజీ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ లు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీ దశలో తీసుకొనే నిర్ణయాలు, కృషి మిమ్మల్ని ఎంతో ప్రయోజకులను చేస్తుందని, మీ కుటుంబాలను ఎంతో సంతోషంగా ఉంచుతుందని చెప్పారు. మీ తల్లిదండ్రుల కలలను నెరవేర్చే బాధ్యత మీపై ఉందనే విషయాన్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. 1862 సంవత్సరంలో స్కూల్ తో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మహబూబ్ విద్యా సంస్థలు అంచెలంచెలుగా అభివృద్ధిని సాధిస్తూ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ వరకు ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కాలేజీ లో ఒక్క హైదరాబాద్, సికింద్రాబాద్ కు చెందిన వారే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా విద్యను అభ్యసించిన వారిలో ఉన్నారన్నారు. ఇక్కడ విద్యను అభ్యసించిన వారిలో అనేకమంది ఉన్నత స్థానాలలో ఉన్నారని, వేలాదిమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కాలేజీ యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు. ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్ ను అందిస్తున్న కాలేజీ అభివృద్ధికి, ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం శాలువాతో సత్కరించి మెమెంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, కాలేజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఈశ్వర్, డైరెక్టర్ సునీల్ కుమార్, పద్మారావు, వినోద్, కాశీరత్నం, మురళి, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుంది :మేయర్
- సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన నగర మేయర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్...






కంటోన్మెంట్, తెలంగాణ సేన 7: మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో వ్యాపారవేత్తలుగా తమదైన రంగంలో రాణించి ఉన్నతంగా ఎదగాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం వద్ద ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ... సామాజిక ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్ర కిలకమైనదని ,వారు సామర్థ్యాలను పెంపొందించుకుని సొంత వ్యాపారాల్లో నిలదొక్కుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళల ఆర్థిక స్థితి మెరుగుపరిచేందుకు, వారి జీవనోపాధి అవకాశాలను పెంపొందించేందుకు సహాయపడుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా సంబంధిత గ్రూపు మహిళలు సమిష్టిగా తాము లబ్ధి పొందుతూ, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆశించారు. క్యాంటీన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని సూచించారు.జి హెచ్ ఎం సి వ్యాప్తంగా మరిన్ని క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా మొట్టమొదటి మహిళ క్యాంటీన్ ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ ... మహిళలు ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం విశేష కృషి చేతున్నందని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎంత ఖర్చైనా వెనికాడ లేదని అన్నారు. నియోజవర్గ మహిళా సంఘాలు వ్యాపారం చేయడానికి ముందుకు వస్తే ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఆయా కార్యాలయంలో వ్యాపారం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. అనంతరం మేయర్ సంగీత్ జంక్షన్, వై ఎం సి ఏ వద్ద రూ. 38.51 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సౌకర్యాల కోసం ప్రభుత్వం అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకుంటూ నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని అన్నారు.

ఈ స్ట్రీట్ లైట్లు రహదారి భద్రత దృష్ట్యా, రాత్రి సమయంలో ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ల సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, బేగంపేట్ సర్కిల్ డి సి సమ్మయ్య,,ఆయా విభాగాల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలి

- దేశ వ్యాప్తంగా కులగణన చేయాలి పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి.లకు 42% కేటాయించాలని పెద్దయెత్తున ఆందోళనకు హెచ్చరిక
- బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య




భువనగిరి, తెలంగాణ సేన న్యూస్: పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలని, దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి లకు 42% కేటాయించాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 సం.రాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు %-% బర్రెలు పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. చివరకు కులగణన చేసి బీసీల జనాభా కూడా లెక్కించడానికి ఈ అగ్రకుల ప్రభుత్వాలకు మనసు రావడం లేదు. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని భయపడుతున్నారు. ప్రజలకు, కుక్కలకు, ఇతర జంతువులకు లెక్కలు ఉన్నవి కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేవన్నారు. బీసీలకు కేంద్రస్థాయిలో ఒక్క స్కీము కూడా లేదు. కాలేజీ కోర్సుల్లో చదివే విద్యార్థులకు ఫీజులు కూడా మంజూరు చేయడం లేదు. భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు చదువుకునే పేద పిల్లలకు ఫీజులు కూడా కట్టే స్థితిలో లేదన్నారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు ఏయే రంగాలాలో అన్యాయం జరిగిందో చూద్దాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్ట్ను తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో లిబీసీ సంఘం జాతీయ సంఘం బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ,పల్లగొర్ల మోదీరాందేవ్,వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయిన సురేష్,వంశీ, జంగయ్య,బాలస్వామి,బాలయ్య, పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 7 : ఉపాధి కోసం టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు కూడా అందించడం అభినం దనీయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ నవకేతన్ కాంప్లెక్స్ లో వినూత్న ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. పేద ప్రజలకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇచ్చి ఆర్థిక చేయూత అందించాలనేది సంస్థ ప్రధాన లక్ష్యం అని వినూత్న్వ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నామని వెంకటేష్, ఉపాధ్యాక్షులు నల్లబోతుల నిత్యానంద్ జనరల్ సెక్రటరీ బైరెడ్డి నరేష్,జాయింట్ సెక్రటరీ నామని శారద తెలిపారు ప్రధమంగా 30 మందికి 45 రోజులు కుటు మిషన్లో శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వప్ననామక్రిష్ణఓంకార్,కార్పొరేటర్ కొంతం దీపిక బిజెపి నాయకులు కొంతం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానించిన ఎలిమినేటి కృష్ణారెడ్డి



భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ : యువజన కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఎన్నికలలో గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం మండల వర్కింగ్ అధ్యక్షులు పాశం శివానంద్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ కి మరియు అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి గారికి మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్ మరియు జిల్లా అసెంబ్లీ మండల కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర వెంకటేష్ యాదవ్ ఎల్లమ్మ జంగయ్య చిన్నం శ్రీనివాస్ ఎడ్ల శ్రీనివాస్ విటల్ వెంకటేశం చిన్నబత్తిని లుదయ్య పిట్టల వెంకటేశం యువజన కాంగ్రెస్ నాయకులు ఏడు మేకల మహేష్ లకావత్ సురేష్ ఉడుతా కార్తీక్ పుట్ట శివ కొండమడుగు అశోక్ జమ్ముల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు

నల్గొండ /శాలిగౌరారం మండలం: శాలిగౌరారం మండలం ఉట్కూరు గ్రామానికి చెందిన శీలం కృష్ణ ఇటీవల బైక్ ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.ఈ సందర్భంగా మాధవరం కలాన్ 2005-06 పదవ తరగతి బ్యాచ్ మిత్రులందరికీ అండగా నిలుస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆపద కాలంలో చిన్ననాటి మిత్రులు అండగా నిలవడం పట్ల కృష్ణ వారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలం కృష్ణకు మిత్రులందరికీ సహకారంతో అందించిన పదివేల రూపాయలను శనివారం యాకన్న చారి, జి . రవి, పి.సైదులు, కె.రమేష్, జి. సైదులు, వి.సతీష్ లు కలిసి అందజేశారు.

## ఎస్.సి వర్గీకరణ అమలుతోనే సామాజిక సమన్యాయం



బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మరికల్ పట్టణంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి తరపున నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి మాట్లాడుతూ అంబేద్కర్ గారు కోరుకున్నట్లు ఎస్.సిలలో అందరికీ విద్యా, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో సమాన వాటా దక్కాలంటే వర్గీకరణ ఎస్.సి రిజర్వేషన్ వర్గీకరణ జరగవలసిన అవసరం ఉందన్నారు. మాదిగ ఉపకులాల కంటే మాలలు,మాదిగలు ఎక్కువ రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్నారని మాల, మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయం ఎస్.సి రిజర్వేషన్ వర్గీకరణతోనే పరిష్కారం అయ్యి న్యాయం జరుగుతుందని తెలిపారు. మాల మాదిగల కంటే ఎస్సీలలో ఇంకా చాలా వెనుకబడిన ఉప కులాలు ఉన్నాయని వారికి కనీసం చదువుకునే అవకాశాలు కూడా లేవని, కూడు, గూడు గుడ్డ కూడా కరువైన స్థితిలో ఉన్నారని, కులం సర్టిఫికెట్లు పొందే అవకాశాలు లేవని సభ్య సమాజం లో వాళ్ళకు భాగస్వామ్యం దొరకడం లేదు కనుక వర్గీకరణతో వివాదానికి ముగింపు పలకాలన్నారు.ఎస్.సి రిజర్వేషన్ వర్గీకరణ ద్వార ఎవరికీ నష్టం జరగదని,ఎవరి వాటా వారికి అందుతుందనీ, కనుక ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. మాల మాదిగల మధ్య వైశ్యమాలు పెరుగుతున్న స్థితిలో 2024 ఆగస్టు 1 సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎస్ లక్ష్మయ్య మరియు వి నరసింహ, యు రామచంద్రయ్య, కే మధు తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ రాకతో ఓ ప్రాణ నష్టం

**– ఆమ్ ఆద్మీ పార్టీ**




హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ మహిళా అధ్యక్షురాలు, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే హేమాజిల్లోజు, ఎక్స్ కన్వీనర్, కోర్ కమిటీ మెయిన్ నెంబర్ బుర్ర రాము గౌడ్ కోర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ మస్జిద్ మల్కాజిగిరి కోశాధికారి శివాజీ స్పోక్స్ పర్సన్ జావిద్ కొడంగల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్, తదితరులు పుష్ప 2 సినిమా ఈనెల 4 తారీకు బెనిఫిట్ షో సందర్భంగా అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు సంధ్య థియేటర్ కి రావడం వల్ల, థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట విషాదంలో చనిపోయిన రేవతి బాధితురాలి, భర్తతో మాట్లాడడం జరిగింది. వాళ్ల బాబు పరిస్థితి కూడా చాలా విషమంగా ఉందని ,వెంటి లెటర్ మీద పెట్టారని చెప్పారు. నిన్న అల్లు అర్జున్ 25 లక్షలు చనిపోయిన రేవతికి వెలకట్టారు. కేవలం అల్లు అర్జున్ రావడం వలనే ఒక ప్రాణానికి నష్టం జరిగింది. అలాగే తన కొడుకు చావు బ్రతుకుల మధ్యలో ఉన్నాడు. కొంతమందికి గాయాలు అయి ఆసుపత్రుల పాలు అయినట్టుగా తెలుస్తుంది. ఒక మనిషి ప్రాణానికి 25 లక్షలు వెలగడుతున్నావ్ బెనిఫిట్ షో వల్ల 1 టికెట్ కి 1100 వందల రూపాయల పైగా వసూలు చేశారు. ఆ ఒక్కరోజు బెన్ఫిట్ షో సినిమాకు వసూల్ అయిన రుసుము 100కోట్లపైన . మైత్రి మూవీస్ యజమాన్యం సినిమా ఖర్చు ఎక్కువైనది,అని మీ నష్టం భర్తీ చేసుకోవడానికి బెనిఫిట్ షో వేసి మీయజమాన్యం లబ్ది పొంది ,జనాల ప్రాణం మీదికి తెచ్చారు . జరిగిన ప్రాణ నష్టానికి 25 కోట్లు ఇచ్చిన తక్కువే? అలాంటిది 25 లక్షల తోని చేతులు దులుపుకుందామని చూస్తున్నావు అల్లు అర్జున్. నీ ఫ్యామిలీలో ఇలానే జరుగుతే నువ్వు ఊరుకుంటావా . హీరో ఇజం అనేది సినిమాలోనే కాదు, నిజ జీవితంలో కూడా చూపించాలి. మీ మామ పవన్ కళ్యాణ్ లాగా సమస్య ఉన్న దగ్గరికి వెళ్లి పరిష్కరించడం చేయాలి. అది వదిలి సోషల్ మీడియా ద్వారా 25 లక్షలు ప్రకటిస్తున్నాను అని చెప్తున్నావు . నీ నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలికుంది .దాన్ని ఒక మనిషిలాగ ఆలోచించు నీకున్న స్తోమతకు తగ్గట్టుగా ఆలోచించు . ఈరోజుల్లో ఒక కిడ్నీ మారుస్తేనే 1 కోటి, 2 రెండు కోట్లు అలా ఉంది. ప్రతి అవయవానికి ఒక్కొక్క రేటు పెట్టి ఒక మనిషికి 12 నుంచి 25 కోట్లు, అలాంటిది ,నీ నిర్లక్ష్యానికి ఒక ప్రాణం ఖరీదు 25 లక్షల? ఒక నిండు ప్రాణాన్ని తీసుకురాలేవు. కనీసం ఆ లోటునైనా తీర్చే ప్రయత్నం న్యాయంగా చెయ్యి. ఈ సమస్యను రేపటి లోపు పరిష్కారం చెయ్యకపోతే, అల్లు అర్జున్ ఇంటి ముందట, మైత్రి మూవీస్ ఆఫీస్ దగ్గర, అలాగే సినిమా ఆటోగ్రఫీ వెంకట్ రెడ్డి కోమటిరెడ్డి. ఇంటి ముందట ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీరేట్లను పెంచాలి

**రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి**




నర్సంపేట తెలంగాణ సేన ఈరోజు మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు యు (న్యూ) అనుబంధం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట లోని ఆర్డీవో కార్యాలయం ముందర పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో కార్మికులతో ధర్నా నిర్వహించటము జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత సామ్రాజ్యవాద బౌల జాతి కంపెనీల తో కుమ్మక్కై దేశంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. దీని ఫలితంగా కార్మికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారి వర్గాలకు దోచి పెట్టుటకు బిజెపి ప్రభుత్వం పాటుపడుతుంది. మరోవైపున మతతత్వాన్ని, హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పేద ప్రజల మధ్యల కులమాతాలను రెచ్చగొట్టి వైరుధ్యాలను సృష్టిస్తూ నిరంతరం స్వేచ్ఛగా దోపిడీ చేయడం జరుగుతుంది. ఎన్నికల ముందు పాలకవర్గాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి ప్రజల పైన పన్నుల భారాన్ని మోపుతున్నారు. కావున కార్మిక వర్గం రైతాంగం సంఘటితంగా ఉండి ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి. ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలముగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నది. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత, కరోనా సమయంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న, అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మిక హక్కులను హరించే విధానము. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల మూలంగా, ఒక్కో బస్తాలో 80 కేజీల నుండి 90 కేజీల వరకు నింపుకొని రావటం వలన, హమాలీ కార్మికులకు దిగుమతుల సందర్భంగా, మరియు బెడ్లకు వేసే సందర్భముగా, బట్టి పోసే సందర్భముగా అధిక బరువు మోయలేక అనారోగ్యాల పాలై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయి. కావున వెంటనే ఈ ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల తదిత సౌకర్యాలను కల్పించాలి, 50 సంవత్సరములు నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, అధ్యక్షులు బొర్ర ఆనంద్, జిల్లా నాయకులు రాంచందర్, అశోక్, వీరన్న, అనిల్ మరియు మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రొట్టె శ్రీనివాస్, చింతం యాకన్న, మంద మల్లన్న, బొల్లి శ్రీనివాస్, మెరుగు జనార్ధన్, గడ్డం శ్రీనివాస్, చిన్న పెల్లి పోషాలు,రవి, రాజు ఐలయ్య, ఏకాంబరం, రమేష్, పోశాలు,భాస రాజేందర్ మొగిలి, రవి, రమేష్, ప్రశాంత్, ఐలయ్య, వనయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం, పండ్లు పంపిణీ




సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద శనివారం కీర్తి శేషులు గజ్వేల్ యాదమ్మ నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయిలు కుటుంబ సభ్యుల సౌజన్యంతో అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ మా మాతృమూర్తి గజ్వేల్ యాదమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం మా కుటుంబ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వ దావఖాన వద్ద సేవా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరూ సేవానిరతి ఉండాలని అన్నారు,

# అయ్యప్ప సన్నిధానంలో 24వ మహా అన్నదానం



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన పట్టణము యందు ఈరోజు 7 డిసెంబర్ 2024 శనివారం రోజున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో సేవ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాతలుగా దొడ్డ అర్వన్ జన్మదిన సందర్భం తల్లిదండ్రులు వేణు స్వప్న పప్ప విజయ దేవేందర్ రెడ్డి హనుమకొండ వాస్తవ్యులు పిడిఆర్ ఫంక్షన్ హాల్ బిల్డర్, దాసరి ఉమాదేవి తిరుపతిరెడ్డి దంపతుల కూతురు మనస్విని జన్మదినం వీరు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి నైవేద్యం శిరస్సుపై తీసుకువస్తూ జోతులు వెలిగిస్తూ ఆలయ అర్చకులు ఫ్రాన్స్ జ్యోతి ప్రజలను మంగళ జ్యోతులు శరణ కీర్తనలతో స్వామివారి నైవేద్యం భక్తులకు మాలదల స్వాములకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ డిసెంబర్ 8 శనివారం గోగుల రానా ప్రతాపరెడ్డి సర్వ సంఘ అధ్యక్షులుగా స్వామివారిని రేపు పలివేట ఊరేగింపుగా నగర పురపాలక సంఘం నర్సంపేట ఆవరణలో జరుగు అయ్యప్ప స్వామి వేట ప్రతి మాలదల భక్తులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు యందుపాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా సైఫా సురేష్ చింతల కమలాకర్ రెడ్డి రవీందర్ గుప్తా మాదారం చంద్రశేఖర్ గుప్తా శ్రీరాం ఈశ్వరయ్య శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వదినేపల్లి శ్రీనివాస్ భూపతి లక్ష్మీనారాయణ శింగికొండ వేణుగోపాల్ గుప్తా ఆలయ కమిటీ మరియు అర్చకులు గురుస్వాములు ఆలయ గుమస్తా దేశము శ్రీధర్ మరి రాజు తో పాటు దాతల బంధుమిత్రుడు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మభ్యపెట్టి.. అధికారంలోకి



హైదరాబాద్, డిసెంబరు 7: ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి, మభ్యపెట్టి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరోపించారు. అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దించేవరకు బీజేపీ కార్యకర్తలు పోరాడుతారని హెచ్చరించారు. తెలంగాణలో ఏడాదిగా ఉన్న ప్రభుత్వం మోసాలను, అబద్ధాల పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు తాను వచ్చానన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీజేపీ బహిరంగసభ నిర్వహించింది. ఈ సభలో జేపీ నడ్డాతోపాటు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్ తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడ్డా ప్రసంగిస్తూ.. తెలంగాణతోపాటు హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలోనూ కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని విమర్శలు గుప్పించారు. హిమాచల్‌లో కార్మికులకు పాత పింఛను పథకం, ఐదు లక్షల ఉద్యోగాలని చెప్పి మోసగించిందని, కర్ణాటకలో అంగన్‌వాడీలకు రూ. 15 వేలు ఇస్తామని మోసం చేసిందన్నారు. తెలంగాణలో ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలు, రైతులకు రూ. 15వేలు, కౌలు రైతులకు రూ. 12 వేలు, నిరుద్యోగులకు భృతి ఇస్తామని మోసపూరిత హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అందుకే వీరిని తాను మాయలోళ్లని అంటున్నానని ఎద్దేవా చేశారు. మహిళలకు ప్రతీ నెలా రూ. 2,500 ఇస్తామన్న హామీ, షాదీ ముబారక్, తులం బంగారం, లక్ష రూపాయల నగదు ఏమైందని ప్రశ్నించారు. అప్పులు చేసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొంటూ.. అధికారంలో ఉన్నంతకాలం అప్పులతో నడిపిద్దామని, ఆ తర్వాత సంగతి తర్వాత అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ధోరణి ఉందని విమర్శించారు. తెలంగాణకు రూ. 1.60 లక్షల కోట్లు గ్రాంట్‌గా ఇచ్చామని నడ్డా తెలిపారు. స్మార్ట్ సిటీలు వరంగల్, కరీంనగర్‌లకు రూ. 27 వేల కోట్లు కేటాయించామని, వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, రైల్వేలకు ఆర్థిక సహకారం అందించామన్నారు. మూడు వందేభారత్ రైళ్లు, జాతీయ రహదారులు, బీబీనగర్‌లో ఎయిమ్స్ వంటి ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేసిందని వెల్లడించారు. దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉండగా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ ఒక్కసారి అధికారంలోకి వస్తే ఇక శాశ్వతంగా అధికారంలోనే ఉంటుందని, ఈ మేరకు రాష్ట్రంలో కమలాన్ని వికసింపజేయాలని కార్యకర్తలకు నడ్డా పిలుపునిచ్చారు.

# సివిల్ సప్లై భవనం ముట్టడి




నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన చలో హైదరాబాద్ స్థానిక నర్సపేట పట్టణము యందు ఈరోజు 7 డిసెంబర్ 2024 శనివారం రోజున సివిల్ సప్లై గోదాం ప్రాంగణం యందు జరిగిన సమావేశంలో హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపేల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ చలో హైదరాబాద్ సివిల్ సప్లై భవనం ముట్టడి విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిస్తూ సివిల్ సప్లై హమాలీ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై కమిషనర్ ముందు జరిగిన చర్చల్లో భాగంగా గత04 అక్టోబర్2024 తారీఖున అగ్రిమెంటు చేయడం జరిగింది కానీ రేట్ల పెంచిన జీవో విడుదల చేయకుండా ఆపడం జరిగింది డిసెంబర్ 5 2024 రోజున కమిషనర్ ను జీవో విడుదల చేయాలని పెరిగిన రేట్ల ఏరియల్ జనవరి 2024 నుండి ఇప్పటివరకు బోనస్ కుట్టుకోవాలి స్వీటు హమాలి లకు ఇన్సూరెన్స్ పెంచిన రేట్ల జీవోను డిసెంబర్ 17 తేదీ వరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేయని యెడల మరుసటి రోజు 18 డిసెంబర్ 25 సివిల్ సప్లై భవనమును ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కే నరసింహ బి కిషోర్ కే మల్లయ్య జి కుమార్ టి కుమార్ ఆర్ సంతోష్ రాజు మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి

హైదరాబాద్, డిసెంబరు 7 : 'ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి. సమస్త ప్రజల ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేర్చడమే నాకు సంప్రాప్తి' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి శనివారంతో ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆయన ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేశారు. పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు, ఆత్మ బలిదానాలు, ఆకాంక్షలు, ఆశయాలన్నింటినీ కలిపి వీలునామాగా రాసి 2023 డిసెంబరు 7న తెలంగాణ తన చేతుల్లో పెట్టిందని, వారసత్వాన్ని సగర్వంగా, సమున్నతంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యతను రాష్ట్రం తనకు అప్పగించిందని వివరించారు. ఆ క్షణం నుంచి.. జనసేవకుడిగా ప్రజాసంక్షేమ శ్రామికుడిగా.. మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో సకల జనహితమే పరమావధిగా పని చేస్తున్నానని పేర్కొన్నారు. 'జాతి ఆత్మ గౌరవమే ప్రాధాన్యతగా.. సహచరుల సహకారంతో.. జనహితుల ప్రోత్సాహంతో.. విమర్శలను సహిస్తూ.. విద్వేషాలను ఎదిరిస్తూ.. స్వేచ్ఛకు రెక్కలు తొడిగి ప్రజాస్వామ్యానికి రెడ్‌కార్పెట్ పరిచి.. అవనిపై అగ్రభాగాన.. తెలంగాణను నిలిపేందుకు గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ.. నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ.. నిరంతరం జ్వలించే ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా విరామం ఎరుగక.. విశ్రాంతి కోరక ముందుకు సాగిపోతున్నాను' అని తెలిపారు. గతేడాది డిసెంబరు 7న తన ప్రమాణ స్వీకారం వీడియోను కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు



# యూత్ ఇన్చార్జి జిల్లా అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన ఉల్లేరావు శ్రవణ్



ములుగు జిల్లా తెలంగాణ సేన ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈసర్ ఖాన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మారం సుమన్ రెడ్డి లకు ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ ఉల్లేరావు శ్రావణ్ కుమార్

# ఉరిమే ఉత్సాహమే ఉత్పాతమై..

భూదాన్‌పోచంపల్లి, మన్సూరాబాద్/వనస్థలిపురం/కొత్తపేట, డిసెంబరు 7 ఆ ఆరుగురూ స్నేహితులు! అంతా కలిసి సరదాగా కార్లో షికారు చేయాలనుకున్నారు. ఎవరికి వారు తల్లిదండ్రులకు ఏదో చెప్పి ఇంట్లోంచి బయటపడ్డారు. కార్లో రయ్‌మంటూ దూసుకెళ్తుండగా ఓ మూల మలుపు వద్ద అదుపు తప్పిన వాహనం చెరువులోకి దూసుకెళ్లింది. ఆరుగురిలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. ఒక యువకుడు మాత్రం అద్దాలు పగులగొట్టి ఈదుకుంటూ ఒడ్డుకు చేరి ప్రాణాలు దక్కించుకున్నాడు. ఎల్లలెరుగని ఉత్సాహంలో మితిమీరిన వేగం, నిర్లక్ష్యంతో కూడిన డ్రైవింగ్ ఇలా ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లి సమీపంలో ఈ ఘోరం జరిగింది. మృతులంతా 19–23 ఏళ్ల మధ్య వయస్కులే.. హైదరాబాద్ వాస్తవ్యులే! బాధితుల కుటుంబసభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం ఎల్బీనగర్‌కు చెందిన వంశీ (23), మజీద్‌గల్లీలో నివాసం విఘ్నేశ్ (21), హర్షవర్ధన్ (19), ఆర్టీసీ కాలనీకి చెందిన అక్షయ్ (19), వాస్తుకాలనీ సిరినగర్‌కు చెందిన వినయ్ (20), మణికంఠ చిన్నప్పటి నుంచి స్నేహితులు. వీరంతా శుక్రవారం పొద్దున ఓ చోట కలుసుకున్నారు. వంశీకి కారు ఉండటంతో సరదాగా బయట తిరిగొద్దామనుకున్నారు. ఆ రోజు ఉదయం 11:30కు అంతా కలిసి కారులో బయల్దేరారు. వంశీనే కారు నడిపాడు. రాత్రి ఎవ్వరూ ఇంటికి వెళ్లలేదు. ఆ రోజు రాత్రి వీరంతా భూదాన్‌పోచంపల్లిలో తిరిగారు. శనివారం తెల్లవారుజామున 2 గంటలకు ఓ చోట టీ తాగారు. ఆ సమయంలో ఏదైనా తినాలనిపించి టిఫిన్ సెంటర్ కోసం వెతగ్గా ఎక్కడా తెరిచి ఉండకపోవడంతో తినేందుకు కొత్తగూడెం వెళ్లారు. అక్కడా టిఫిన్ దొరక్కపోవడంతో తెల్లవారుజామున నీరా తాగితే బాగుంటుందని అనుకొని అందుకోసం మళ్లీ భూదాన్‌పోచంపల్లికి బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం తెల్లవారుజామున 4:45కు జలాల్‌పూర్ శివార్లోని చెరువుకట్టపై ఓ మలుపు వద్ద అదుపు తప్పి.. పల్టీ కొట్టి చెరువులో పడింది. కారు ముందు సీట్లో కూర్చున్న మణికంఠ మినహా డ్రైవింగ్ చేస్తున్న వంశీ, వెనకాల కూర్చున్న వీరమల్ల విఘ్నేశ్, హర్షవర్ధన్, అక్షయ్, వినయ్ మృతిచెందారు. ముందుసీట్లో కూర్చున్న మణికంఠ కార్లో నుంచి బయటపడి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు. మిగతా ఐదుగురికి ఈత రాకపోవడంతోనే మృత్యువాతపడినట్లుగా భావిస్తున్నారు. పేట్‌బషీరాబాద్: స్నేహితుడి ఇంటి వద్ద శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లోని గుండ్లపోచంపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. గుండ్లపోచంపల్లి నివాసి అయిన దొంతరి కార్తిక్‌రెడ్డి(26) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటాడు. నెల్లూరు జిల్లాకు చెందిన ఆరుద్ర అనిల్(21) అనే ఆటో డ్రైవర్ ఇక్కడ అద్దెకు ఉంటున్నాడు. వీరిద్దరు శుక్రవారం రాత్రి కొంపల్లిలో ఉండే రాకేశ్ అనే వ్యక్తి ఇంటికి ఫంక్షన్‌కు వెళ్లారు. రాత్రి భోజనం చేసి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో వారి బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. కార్తిక్ అక్కడే మృతిచెందగా... కొన ఊపిరితో ఉన్న అనిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మద్యం తాగి వాహనం నడపడమో, సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడమో ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసులు చెప్తున్నారు.

# రేవంత్ సర్కార్‌కు అప్పటివరకే డెడ్‌లైన్.

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఓవైపు.. అధికారంలోకి వచ్చి నేటి (డిసెంబర్ 07)తో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా.. రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా జోరుగా సంబురాలు చేస్తుంటే.. మరోవైపు కాంగ్రెస్ ఏడాది పాలనను నిలదీస్తూ.. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో "6 అబద్దాలు 66 మోసాలు" పేరుతో బీజేపీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. అయితే.. ఈ సభకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవగా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కమలనాథులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇదే క్రమంలో.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డెడ్ లైన్ కూడా పెట్టారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. ఏ ఒక్క హామీని కూడా పూర్తి చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇకపై బీజేపీ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి మోసాలను ఉపేక్షించబోదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్రాంతి వరకు డెడ్ లైన్ విధిస్తున్నామని.. ఆ తర్వాత రాష్ట్రంలోని గల్లీల్లో కాంగ్రెస్ నేతలను తిరగనివ్వమని హెచ్చరించారు. అన్ని ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ నిలదీస్తామని, అడ్డుకుంటామని బండి సంజయ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారన్నారు. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఒకే వర్గానికి కొమ్ముకాస్తుందని.. అన్ని పథకాలు ఒకటే వర్గానికి అందిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. మేయర్ పదవి బీజేపీకి దక్కితే.. హైదరాబాద్‌ను అభివృద్ధి చెందిన భాగ్యనగరంగా తీర్చిదిద్దుతామన్నారు. నగరంలోని హిందువులు స్వేచ్ఛగా జీవిస్తారని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ముత్యాలమ్మ గుడి, శంషాబాద్ ఆలయాలపై జరిగిన దాడులను భాగ్యనగరం ప్రజలు మరచిపోరన్నారు. భాగ్యనగరాన్ని బంగ్లాదేశ్‌గా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బండి సంజయ్ కీలక ఆరోపణలు చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఎక్కడ ఫుడ్ పాయిజన్ అవుతుందోనని విద్యార్థులు అవస్థలు పడుతున్నారని బండి సంజయ్ తెలిపారు. ఉద్యోగులనూ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.

# తెలంగాణలో మరోసారి భూకంపం



తెలంగాణలో మరోసారి భూకంపం సంభవించింది. శనివారం (డిసెంబర్ 07న) మధ్యాహ్నం 12.15 నిమిషాలకు మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి కేంద్రంగా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. భూమి లోపల సుమారు 10 కిలో మీటర్ల లోతున భూకంపం వచ్చినట్లుగా నేషనల్ ఫర్ సిస్మోలజీ అధికారులు వెల్లడించారు. రిక్టార్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్టు అధికారులు తెలిపారు. ఒక్కసారిగా భూప్రకంపనలతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందారు. అయితే.. సరిగ్గా మూడు రోజుల క్రితం (డిసెంబర్ 04న) తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం సంభవించగా.. రిక్టర్ స్కేల్‌పై తీవ్రగా 5.3గా నమోదైంది. ములుగు జిల్లాలో మేడారం, మారేడుపాక, బోర్లగూడెం మధ్య ఉన్న ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లోనూ భూప్రకంపనలు నమోదయ్యాయి. భూమి లోపల 40 కిలో మీటర్ల లోతున భూకంపం వచ్చినట్లుగా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు తెలిపారు. ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం ప్రాంతంలో ప్రకంపనలు ఎక్కువగా వచ్చాయి. ముఖ్యంగా హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, వరంగల్, రంగారెడ్డి, హనుమకొండ, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి భువనగరి, రంగారెడ్డి జిల్లో సుమారు 3 నుంచి 7 సెకన్ల పాటు భూప్రకంపనలు వచ్చాయి. గోదావరి రివర్ బెడ్‌లో ఎక్కువగా ప్రకంపనలు సంభవించాయి.

అయితే.. సుమారు 50 ఏళ్ల తరువాత తెలంగాణలో భూకంపం సంభవించడం సర్వత్రా ఆందోళనకరంగా మారింది. మూడు రోజుల గ్యాప్‌లోనే రెండోసారి భూమి కంపించటం ఇప్పుడు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది.

# తెలంగాణలో ఆర్థిక సంక్షోభం రాబోతుందంటూ కేంద్రమంత్రి హెచ్చరిక

ఉద్యోగులకు కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని వ్యాఖ్య తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో ఆర్థిక సంక్షోభం నెలకొనే ప్రమాదం పొంచి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది అవుతున్నా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. సరూర్ నగర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బీజేపీ సభలో ఆయన మాట్లాడుతూ%ో% కాంగ్రెస్ ఏడాది పాలన ప్రజావ్యతిరేక పాలన అని, దీనిని నిరసిస్తూ 6 అబద్ధాలు, 66 మోసాలు పేరుతో బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో హామీలు అమలు చేసే పరిస్థితి కూడా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ, మహిళలకు తులం బంగారం, నిరుద్యోగ భృతి తదితర ఏ హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థికస్థితి ఉందన్నారు. రైతు భరోసా నిధులకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ డెడ్ లైన్ విధించారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతు భరోసా ఎక్కడ? అని ప్రశ్నించారు. రైతు కూలీలకు ఇస్తామన్న నిధులు ఏమయ్యాయో చెప్పాలన్నారు. ఈ నిధులకు సంబంధించి ప్రభుత్వానికి సంక్రాంతి వరకు డెడ్ లైన్ విధిస్తున్నట్లు చెప్పారు. సంక్రాంతి తర్వాత కూడా ఇవ్వకుంటే ఏ ఒక్క కాంగ్రెస్ నేతనూ రోడ్లపై తిరగనివ్వబోమని అల్టిమేటం ఇచ్చారు. ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు క్యాడర్ లేదని, ఇక పార్టీ లీడర్ ఫాం హౌస్‌లోనే ఉన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై తెలంగాణ ఉద్యమం కేసు లేదని, కానీ ఓటుకు నోటు కేసు ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాట్లాడే భాష విషయంలో కేసీఆర్‌ను మించిపోయారని, భాష విషయంలో ఆయనకు తాత లాంటి వాడని చురకలు అంటించారు. రైతులను మోసం చేసింది వాస్తవం కాదా? ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే అన్నారు. 20 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి%ో% 55 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమన్నారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు.

# విద్యార్థులకు రక్తపు వాంతులు..



మొన్నటివరకు తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాల్లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ఆస్పత్రులు పాలవుతూ.. కొందరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్న వేళ.. ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ షాకింగ్ ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థలోనూ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. నగరంలోని చింతల్‌లో ఉన్న శ్రీ చైతన్య క్యాంపస్‌లోని పాఠశాల విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకోవటం ఇప్పుడు సర్వత్రా ఆందోళనకరంగా మారింది. చాలా మంది విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకుంటుండటంతో.. అప్రమత్తమైన యాజమాన్యం.. తల్లి తండ్రులకు తెలియకుండా హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో స్పందించి చికిత్స అందించటంతో పిల్లలకు ప్రాణాపాయం తప్పింది. అయితే.. ఈ విషయం విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియడంతో.. పెద్ద ఎత్తున క్యాంపస్ దగ్గరకు చేరుకొని ఆందోళన చేపట్టారు. లక్షల్లో ఫీజులు కట్టి తమ పిల్లలను జాయిన్ చేస్తే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించి.. పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడతారా అంటూ యాజమాన్యాన్ని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. తమ పిల్లలకు ఇంత జరిగితే.. కనీసం సమాచారం ఇవ్వకుండా దాచిపెడతారా అని నిలదీశారు. పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులంటూ నిలదీశారు. యాజమాన్యం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రులు ఆందోళన చేపట్టడంతో.. విద్యార్థులను తల్లిదండ్రులతో ఇంటికి పంపించారు. అయితే.. విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకోవటానికి కారణం.. యాసిడ్ అని తెలుస్తోంది. శ్రీ చైతన్య క్యాంపస్ బిల్డింగ్‌లోని మూడో అంతస్తులో ఉన్న బాత్ రూంలో యాసిడ్ కింద పడింది. అయితే.. దాన్ని త్వరితగతిన క్లీన్ చేయకుండా సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్టు సమాచారం. దీంతో.. ఆ యాసిడ్ ఘాటుకు విద్యార్థులు తట్టుకోలేక.. రక్తపు వాంతులు చేసుకున్నట్టు సమాచారం. ఈ ఘటనలో సుమారు 15 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురైనట్లు తెలుస్తోంది.

ఈ మధ్య కాలంలోనే.. తెలంగాణలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు ఆస్పత్రుల పాలైన ఘటనలు విద్యార్థులను, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురి చేశాయి. ఇదే క్రమంలో.. ఇప్పుడు ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తుండటం ఇప్పుడు అందరినీ టెన్షన్ పెడుతోంది.

# లౌక్య ఎంటర్టయిన్ మెంట్స్ కొత్త చిత్రంలో శివాజీ

ఒకప్పుడు హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ను చూసిన శివాజీ... ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ కొనసాగిస్తున్నారు. ఆయన తాజాగా లౌక్య ఎంటర్టయిన్ మెంట్స్ బ్యానర్ పై ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా, ఈ చిత్రంలోకి శివాజీకి స్వాగతం పలుకుతూ లౌక్య ఎంటర్టయిన్ మెంట్స్ ప్రకటన ఇచ్చింది. లౌక్య ఎంటర్టయిన్ మెంట్స్ నుంచి వస్తున్న ఐదో చిత్రం ఇది. రవీంద్ర బెనర్జీ ముప్పనేని సమర్పణలో ఈ చిత్రం రూపుదిద్దుకోనుంది. లౌక్య ఎంటర్టయిన్ మెంట్స్ నుంచి గతంలో కలర్ ఫోటో, బెదురులంక వంటి హిట్ చిత్రాలు రావడం విశేషం.

# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు.

# కేసీఆర్‌తో తెలంగాణ తల్లి విగ్రహం రూపంపై చర్చ జరగలేదు

తెలంగాణ తల్లి విగ్రహం రూపంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో చర్చ జరగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రభుత్వం తరఫున ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించినట్లు చెప్పారు. సచివాలయంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు వస్తారా? లేదా? అనేది ఇక ఆయన ఇష్టమని వ్యాఖ్యానించారు. అది ఆయనే నిర్ణయించుకుంటారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున ఈ నెల 9న జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానించేందుకు పొన్నం ప్రభాకర్ వెళ్లారు. మాజీ ముఖ్యమంత్రిని ఎర్రవల్లిలోని ఆయన ఫాంహౌస్‌లో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందించిన అనంతరం పొన్నం మీడియాతో పైవిధంగా మాట్లాడారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు. అంతకుముందు, రాజ్ భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథి గృహంలో కిషన్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాలను అందించారు.

# కొత్త రకం సైబర్ స్కామ్..

అమాయక జనాలను దోచుకునేందుకు కేటుగాళ్లు ఎప్పటికప్పుడు సరికొత్త మార్గాలను అనుసరిస్తున్నారు. కొత్త కొత్త దారుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా మరో మరో సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. పార్సిల్ వచ్చిందంటూ ఏదో ఒక ప్రముఖ కంపెనీ నుంచి ఫోన్ చేసి.. ఆ పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ భయపెడుతున్నారు. ఆ కొద్దిసేపటికే కస్టమ్స్ అధికారులమంటూ కేటుగాళ్లు రంగంలోకి దిగి కేసులు, సెక్షన్లు అంటూ భయభ్రాంతులకు గురిచేసి పెద్ద మొత్తంలో డబ్బు వసూలుకు పాల్పడుతున్నారు. ఈ తరహా మోసాలపై తెలంగాణ పోలీసులు అప్రమత్తం చేశారు. ఈ విధమైన ఫేక్ పార్సిల్ స్కామ్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అలర్ట్ చేశారు. ప్రముఖ కంపెనీల పేరుతో కాల్ చేసి పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరిస్తున్నారని, డబ్బు వసూలు చేస్తున్నారని, అందుకే బుక్ చేయని పార్సిల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా సైబర్ నేరాలపై 1930 నంబర్ కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. "జాగ్రత్తగా ఉండండి, మోసపోకండి!" అంటూ ఎక్స్ వేదికగా అప్రమత్తం చేశారు. పార్సిల్‌లో డ్రగ్స్, నిషేధిత వస్తువులు ఉన్నాయని బెదిరిస్తే నమ్మవద్దని సూచించారు. కేసులు, సెక్షన్ల అని నమ్మించే ప్రయత్నం చేస్తారని, చివరకు డబ్బు వసూలుకు పాల్పడతారని వివరించారు.

# గూగుల్ మ్యాప్స్‌ను నమ్ముకుని గోవాకు..

గూగుల్ మ్యాప్స్‌ను నమ్ముకుని గోవా బయలుదేరిన ఓ కుటుంబం దట్టమైన అడవిలో చిక్కుకుని రాత్రంతా అందులోనే బిక్కుబిక్కుమంటూ గడిపింది. చివరికి పోలీసుల సాయంతో బయటపడి ఊపిరి పీల్చుకుంది. బీహార్‌కు చెందిన రాజ్‌దాస్ రంజిత్‌దాస్ కుటుంబం కారులో గోవా బయలుదేరింది. ఈ కుటుంబంలో చిన్నారులు సహా మొత్తం ఆరుగురు ఉన్నారు. గూగుల్ మ్యాప్స్ పెట్టుకుని బయలుదేరిన వీరు కర్ణాటకలోని బెలగావి జిల్లా ఖానాపూర్ దాటిన తర్వాత షిరోడగ, హెమ్మగూడ గ్రామాల మధ్య గుండా గూగుల్ మ్యాప్స్ దారి చూపించింది. దానిని అనుసరించి వెళ్లిన వారు భీమ్‌గఢ్ వైల్డ్ లైఫ్ జోన్‌లో ఏడు కిలోమీటర్ల లోపలికి వెళ్లిపోయారు. ఆ ప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్ లేకపోవడంతో ఎవరినీ సాయం అర్థించే అవకాశం లేకుండా పోయింది. అక్కడి నుంచి బయటపడే మార్గం లేకపోవడంతో అటవీ జంతువుల బారినపడకుండా కారును లాక్ చేసుకుని రాతంత్రా అందులోనే బిక్కుబిక్కుమంటూ గడిపారు. తెల్లవారాక వెళ్లిన దారిలోనే వెనక్కి మూడు కిలోమీటర్లు రావడంతో మొబైల్ నెట్‌వర్క్ వచ్చింది. దీంతో ఊపిరి పీల్చుకున్న కుటుంబం వెంటనే పోలీసు హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి పరిస్థితి చెప్పింది. వెంటనే స్పందించిన బెలగావి పోలీస్ కంట్రోల్ రూం ఖానాపూర్ పోలీసులకు సమాచారం చేరవేసింది. వారు గ్రామస్థులు, జీపీఎస్ సాయంతో కుటుంబాన్ని గుర్తించి రక్షించారు.

### జై షా స్థానంలో ఆసియా క్రికెట్ మండలికి కొత్త అధ్యక్షుడు

కేంద్ర మంత్రి అమిత్ షా తనయుడు జై షా ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటికే మూడో పర్యాయం ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జై షా ఆ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో జై షా స్థానంలో ఏసీసీ అధ్యక్షుడుగా శ్రీలంక క్రికెటర్ షమ్మీ సిల్వా నిన్న (శుక్రవారం) బాధ్యతలు స్వీకరించారు. సిల్వా గతంలో ఏసీసీ ఫైనాన్స్ అండ్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గానూ పని చేశారు. ఏసీసీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవమని పేర్కొన్నారు. క్రికెట్ అనేది ఆసియా గుండె చప్పుడని అన్నారు. క్రికెట్ అభివృద్ధికి, ప్రతిభకు అవకాశాలు అందించడానికి, అందరినీ ఐక్యంగా ఉంచడానికి సభ్య దేశాలతో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కాగా, షమ్మీ సిల్వా మూడు సార్లు శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు.

తెలంగాణ సేన

ఆదివారం, 08 డిసెంబర్, 2024



# బుల్ జోష్‌లో స్టాక్ మార్కెట్లు..

## ఏడాదిలో లక్ష దాటనున్న సెన్సెక్స్


మోర్గాన్ స్టాన్లీ ఆర్థిక, సాంకేతికత, పారిశ్రామిక రంగాలపై సానుకూలంగా ఉందని, ఇతర రంగాలలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అంతేకాకుండా, ఇటీవలి క్షీణత తర్వాత చిన్న, మధ్యస్థ కంపెనీల స్టాక్‌లు భారీ స్టాక్‌లను అధిగమించవచ్చు అంటూ తెలిపింది. వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత స్టాక్ మార్కెట్ 2025లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తుందని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. తాజాగా అందించిన నివేదిక ప్రకారం, బీఎస్ఈ సెన్సెక్స్ 105,000 వరకు వెళ్లవచ్చని అమెరికన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ తెలిపింది. ఇందుకు బలమైన ఆదాయాలు, ఆర్థిక స్థిరత్వంతోపాటు దేశీయ పెట్టుబడి కారణంగా ఉంటుందని చెప్పుకొచ్చింది. మోర్గాన్ స్టాన్లీ ప్రకారం, సెన్సెక్స్ 105,000కి చేరుకునేందుకు 30 శాతం అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 93,000 వరకు వెళ్లవచ్చు అని ఉద్ఘాటించింది. ఇది ప్రస్తుత స్థాయి కంటే 14% ఎక్కువగా ఉంటుంది. మోర్గాన్ స్టాన్లీకి చెందిన రిధమ్ దేశాయ్ ప్రకారం, భారతదేశం ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్తే, ప్రైవేట్ పెట్టుబడులను పెంచి, వడ్డీ రేట్లు, వృద్ధి మధ్య సమతుల్యతను కొనసాగిస్తే, సెన్సెక్స్ 23x P/E నిష్పత్తిలో ట్రేడ్ అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఇది గత 25 సంవత్సరాల సగటు కంటే 20 రెట్లు ఎక్కువ ఉంది. ప్రతిదీ సాధారణంగా ఉంటే, సెన్సెక్స్ ఆదాయాలు ప్రతి సంవత్సరం 17% పెరుగుతాయని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఇందుకోసం, ఆర్థిక సంస్కరణలు, స్థిరమైన రిటైల్ పెట్టుబడి, నియంత్రిత స్టాక్ సరఫరా ఉండాలని సూచించింది. దీనితో పాటు భారత ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం, ప్రభుత్వ సంస్కరణలు, విదేశీ పెట్టుబడులు పెరగడం సెన్సెక్స్‌కు సానుకూల సంకేతాలుగా ఉంటాయని తెలిసింది.

# ఆర్థిక కేంద్రంగా క్షీణిస్తోన్న లండన్



లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎల్ఎస్ఈ)లో నమోదైన కంపెనీల సంఖ్య గత పదేండ్లలో తగ్గుముఖం పట్టడం వేగవంతమైందని తాను సంకలనం చేసిన డేటాను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. 2024లో దాదాపు 45 సంస్థలు లండన్ స్టాక్ మార్కెట్ నుంచి తొలగించబడినట్టు తెలుస్తోంది. ఇది గత సంవత్సరం మొత్తం కంటే 10 శాతం ఎక్కువ. 2010 నుండి ఎక్స్ఛేంజ్ నుంచి నిష్క్రమించిన కంపెనీలు ఈ సంవత్సరం అత్యధిక సంఖ్యలో ఉన్నాయి. అదే సమయంలో, బ్రిటిష్ కార్పొరేషన్లను లక్ష్యంగా చేసుకున్న ఒప్పందాల పరిమాణం ఈ సంవత్సరం 81 శాతం పెరిగింది. వీటి విలువ 160 బిలియన్లకు పైగా ఉంది.వార్తా ఏజెన్సీ ద్వారా ట్రాక్ చేయబడిన డేటా కూడా ప్రస్తుత సంవత్సరం లో లండన్‌లో కేవలం 11 కంపెనీలు మాత్రమే ఐపీఓలను పూర్తి చేశాయని చూపిస్తుంది. ఇవి సమీకరించిన మొత్తం 1 బిలియన్. ఇది 2023లో అదే కాలంలో సేకరించిన మొత్తంతో పోలిస్తే 11 శాతం తగ్గింది. "బ్రిటన్ ఈ పరిస్థితిని సరిదిద్దక పోతే, అది తన స్థానాన్ని, ప్రాసంగికతను కోల్పోతుంది" అని పెట్టుబడి సంస్థ గేట్‌మోర్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్‌లో మేనేజింగ్ భాగస్వామి లియాడ్ మీదర్ బ్లూమ్‌బెర్గ్‌తో అన్నారు. "చాలా సరళంగా, కంపెనీలు సరైన మూలధన ధరను పొందలేవు. వారు కోరుకున్న విలువను పొందలేరు". విలీనాలు, కొనుగోళ్ల విషయానికి వస్తే ఓవర్సీస్ ప్రయివేట్ ఈక్విటీ సంస్థలు ప్రత్యేకంగా చురుకుగా ఉన్నాయని వార్తా సంస్థ పేర్కొంది. నవంబర్‌లో, ఫ్లోరిడాకు చెందిన స్టార్‌వుడ్ క్యాపిటల్ గ్రూప్ గత నెలలో లండన్-లిస్టెడ్ బ్యాలెన్స్‌డ్ కమర్షియల్ ప్రాపర్టీ ట్రస్ట్‌ను 852 మిలియన్లకు స్వాధీనం చేసుకుంది. స్వీడన్‌కు చెందిన ఇక్విటి ఇటీవల వీడియో గేమ్ సేవల కంపెనీ కీవర్డ్స్ స్టూడియోస్ 2.7 బిలియన్ల కొనుగోలును మూసివేసింది. అయితే చికాగోకు చెందిన థామా బ్రావో సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్ డార్క్ ట్రేస్‌ను 5.3 బిలియన్లకు కొనుగోలు చేసింది. సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త ఒప్పందాలు రానున్నాయని మీడియా సంస్థ పేర్కొంది. బ్రిటన్-ఆధారిత భీమా దిగ్గజం అవివా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అమండా బ్లాంక్, 4.2 బిలియన్ల టేకోవర్ బిడ్ చేసిన తర్వాత ప్రత్యర్థి డైరెక్ట్ లైన్ ఇన్సూరెన్స్ గ్రూప్ బోర్డుని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో అమెరికా ఇన్వెస్ట్‌మెంట్ మేజర్ జనరల్ అట్లాంటిక్ ఆన్‌లైన్ ట్రైనింగ్ బిజినెస్ లెర్నింగ్ టెక్నాలజీస్ గ్రూప్‌ను 1 బిలియన్‌కు కొనుగోలు చేయబోతున్నట్లు ప్రకటించింది.

# రైతులకు రుణ పరిమితి పెంపు




ముంబయి : అధిక వడ్డీ రేట్లతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణ గ్రహీతలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోమారు నిరాశనే మిగిల్చింది. మరోవైపు రైతులకు రుణ పరిమితిని పెంచి.. వ్యవసాయ రంగానికి కొంత ఉపవశమనం కలిగించింది. డిసెంబరు 4 నుంచి మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షా (ఎంపిసి) భేటీ నిర్ణయాలను శుక్రవారం ఆర్‌బిఐ గవరుర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. చిను, సనుకారు రైతులకు తనఖా రహిత వ్యవసాయ రుణాల పరిమితిని రూ. 2 లక్షలకు పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.1.6 లక్షలుగా ఉంది. పెంచిన రుణ పరిమితిని రైతులు ఎలాంటి తనఖా లేకుండా బ్యాంక్‌ల నుంచి పొందవచ్చన్నారు. పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని రుణ పరిమితిని పెంచామని శక్తికాంత తెలిపారు. ఇంతక్రితం 2019లో ఈ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.1.6 లక్షలకు పెంచుతూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. కీలక వడ్డీ రేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా కొనసాగించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. అయితే బ్యాంకుల్లో నగదు లభ్యత సమస్యలను పరిష్కరించాలని భావించినట్లు శక్తికాంత తెలిపారు. ఇందుకోసం నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్)ను 4.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గించామన్నారు. దీంతో బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ నిర్ణయంతో బ్యాంకింగ్‌లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నిధులు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఖాతాదారుల డిపాజిట్లలో కొంత సొమ్మును ఆర్‌బిఐ వద్ద జమ చేయడమే సిఆర్ఆర్. దీంతో డిపాజిట్‌దారుల సొమ్ముకు రక్షణ కల్పించాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యం. అదే విధంగా ఇకపై చిను బ్యాంకులు కూడా యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్‌ను ఆఫర్ చేసేందుకు అనుమతి కల్పించినట్లు శక్తికాంత తెలిపారు. వరుసగా 11వ సారి రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు శక్తికాంత వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి ఈ వడ్డీ రేటు మారలేదు. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొనిఈసారి కూడా మార్పులు చేయొద్దనినిర్ణయించామన్నారు. 2024-25లో వాస్తవ జిడిపి వృద్ధి రేటు 6.6శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. గత సమీక్షాలో ఈ అంచనా 7.2 శాతంగా ఉంది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాల కంటే భారీగా తగ్గి 5.4 శాతంగా నమోదయ్యింది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 202425కుగాను జిడిపి అంచనాలకు భారీగా కోత పెట్టింది. ఇంతక్రితం 202324లో ఏకంగా 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దీంతో పోల్చితే భారీగా తగ్గనుందనిస్పష్టమవుతోంది. 202425లో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బిఐ పెంచింది. గతంలో దీన్ని 4.5శాతంగా పేర్కొనగా.. తాజాగా 4.8శాతానికి పెరగొచ్చనివిశ్లేషించింది. ఆహార పదార్థాల ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం అంచనాలను పెంచాల్సి వచ్చిందనిశక్తికాంత తెలిపారు. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బలంగా కొనసాగుతున్నాయన్నారు. రూపాయి విలువను బలోపేతం చేసేందుకు ఎన్ఆర్ఐ డిపాజిట్లపై వడ్డీ రేటు పరిమితిని పెంచుతున్నామన్నారు.

# లైట్ వాలెట్‌పై లావాదేవీ పరిమితి పెంపు..




చిన్న చెల్లింపుల కోసం యూపీఐ లైట్ ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. వినియోగదారులు ఇంటర్నెట్ లేకుండానే దీని ద్వారా లావాదేవీలు చేయవచ్చు. ఆఫ్లైన్ చెల్లింపుల కింద ఫోన్ లో ఇంటర్నెట్, ఎలాంటి నెట్ వర్క్ లేకపోయినా చెల్లింపులు చేయవచ్చు. అంతేకాకుండా.. యూపీఐ వినియోగదారులు ఎలాంటి పిన్ ను నమోదు చేయకుండానే లావాదేవీలు చెల్లించవచ్చు. ఈ క్రమంలోనే యుపిఐ గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. యూపీఐ లావాదేవీల పరిమితిని పెంచడానికి ఆర్బీఐ గవర్నర్ శక్తి కాంత దాస్ ఆమోదం తెలిపారు. వినియోగదారులకు ప్రతి లావాదేవీ పరిమితి రూ. 1000గా మారింది. ఇక వాలెట్ లావాదేవీ పరిమితి అయితే రూ.2000 నుంచి రూ.5000కి పెరిగింది. ఒక్కో చెల్లింపుల పరిమితి రూ.500 నుంచి రూ.1000కి పెరిగింది.





# అమెరికాలో ఇషా అంబానీ బంగ్లాను కొన్న హాలీవుడ్ స్టార్ కపుల్..

ముఖేష్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ అమెరికాలోని బెవర్లీ హిల్స్‌లో తన విలాసవంతమైన ఇంటిని విక్రయించింది. హాలీవుడ్‌కు చెందిన స్టార్ కపుల్ ఈ లగ్జరీ బంగ్లాను కొనుగోలు చేశారు. ఇంతకీ ఇషా అంబానీ బంగ్లా ఎన్ని కోట్లకు అమ్ముడైందో తెలుసా? ముఖేష్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ తన తండ్రిలాగే మంచి పారిశ్రామికవేత్తగా ముద్ర వేసుకుంది. ఇషా అంబానీకి భారత్‌తో సహా అనేక దేశాల్లో విలాసవంతమైన బంగ్లాలు ఉన్నాయి. అయితే తాజాగ ఆమె అమెరికాలోని తన విలాసవతమైన ఇంటిని విక్రయించింది. హాలీవుడ్‌లోని ప్రముఖ జంట ఇషా అంబానీ ఇంటిని కొనుగోలు చేసింది. అది కూడా భారీ ధరకే. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. హాలీవుడ్‌లోని బెవర్లీ హిల్స్‌లో ఇషా అంబానీకి భారీ ఇల్లు ఉంది. 5.2 ఎకరాల్లో విస్తీర్ణంలో అత్యంత విలాసవంతమైన ఈ ఇల్లు ఇషా అంబానీ పేరు మీదగానే ఉంది. సుమారు 10 సంవత్సరాల క్రితం ఈ ఇంటిని కొనుగోలు చేశారామె. అయితే ఈ లగ్జరీ ఇంట్లో ఇషా అంబానీ ఈ ఇంట్లో చాలా తక్కువ కాలం మాత్రమే ఉన్నారు. గర్భంతో ఉన్నప్పుడు అంటే 2022లో ఇషా ఇక్కడే గడిపారు. ఆ సమయంలో ఆమె తల్లి అనితా అంబానీ కూడా ఈ ఇంట్లోనే ఉన్నారు. అయితే ఇప్పుడు ఈ ఇల్లు అమ్ముడుపోయింది. ఈ ఇంటిని గత ఐదేళ్లుగా అమ్మకానికి ఉంచారు. చివరకు హాలీవుడ్ స్టార్ కపుల్ జెన్నిఫర్ లోపెజ్ బెన్ అఫ్లెక్ ఈ ఇంటిని రూ. 508 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ ఇంట్లో 12 బెడ్‌రూమ్‌లు, 24 బాత్‌రూమ్‌లు ఉన్నాయి. అలాగే విశాలమైన స్విమ్మింగ్ పూల్, పికిల్ బాల్ కోర్ట్, విశాలమైన వినోద ప్రదేశం, సెలూన్, ప్రైవేట్ జిమ్, విశాలమైన డైనింగ్ ఏరియాతో పాటు అనేక ఇతర విలాసవంతమైన సౌకర్యాలు ఉన్నాయి. హాలీవుడ్ స్టార్ నటుల్లో బెన్ అఫ్లెక్ ఒకరు. అతను ఆస్కార్ విజేత 'అర్గో', 'గాన్ గర్ల్' సహా పలు టాప్ హాలీవుడ్ సినిమాల్లో నటించాడు. బెన్ అఫ్లెక్ 'జస్టిస్ లీగ్' సినిమా సిరీస్‌లో బ్యాట్‌మ్యాన్ పాత్రను కూడా పోషించాడు. ఇక అతని భార్య జెన్నిఫర్ లోపెజ్, పాప్ ప్రపంచంలో అతిపెద్ద స్టార్. ఈమెకు భారత్ తో పాటు ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ ఉంది.




# విమానాలకు బెదిరింపుల కేసులు ఎన్ఐఏకి బదిలీ

న్యూఢిల్లీ: ఢిల్లీ నుంచి నడుస్తున్న వివిధ విమానయాన సంస్థల విమానాలకు బెదిరింపులకు సంబంధించి నమోదైన కనీసం 16 కేసులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కి బదిలీ చేసే అవకాశం ఉందని అధికారులు శుక్రవారం తెలిపారు. కేసులను ఎన్ఐఏకు బదిలీ చేయాలని ఢిల్లీ పోలీసులు నగర ప్రభుత్వ హోం శాఖకు లేఖ రాశారని, తుది ఆమోదం కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపుతామని వారు తెలిపారు. "ఈ విషయం జాతీయ భద్రతకు సంబంధించినది. ఇది అంతర్జాతీయంగా ప్రభావం చూపుతుంది. ఈ 16 కేసులన్నీ బిఎన్ఎస్ సెక్షన్‌లతో కూడిన పౌర విమానయాన భద్రత (ఎస్‌యుఎ ఎస్‌సిఎ) చట్టంపై చట్టవిరుద్ధమైన చట్టాలను అణచివేయడం కింద నమోదు చేయబడ్డాయి. వాటిపై లోతైన దర్యాప్తు అవసరం "అని అధికారిక వర్గాలు తెలిపాయి.అక్టోబరు చివరి రెండు వారాల్లో, 510 కంటే ఎక్కువ దేశీయ, అంతర్జాతీయ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అవి తర్వాత బూటకమని తేలింది. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎయిర్‌లైన్స్‌కు పెద్ద కార్యాచరణ, ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. సోషల్ మీడియా ద్వారా చాలా వరకు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీ నుంచి నడిచే 150కి పైగా దేశీయ లేదా అంతర్జాతీయ విమానాలకు బెదిరింపులు రావడంతో 16 కేసులు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అక్టోబరు 16న బెంగుళూరు వెళ్లే అకాసా ఎయిర్ విమానాన్ని లక్ష్యంగా చేసుకుని ఎక్స్ ద్వారా బాంబు బెదిరింపు రావడంతో మొదటి కేసు నమోదైంది.

180 మందికి పైగా ప్రయాణికులతో ఉన్న విమానం దేశ రాజధానికి తిరిగి రావాల్సి వచ్చిందని వారు తెలిపారు. ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు, ఢిల్లీ పోలీసుల సైబర్ సెల్‌తో కలిసి ఈ విషయంపై విచారణ జరిపారు, కాని ఇప్పటి వరకు వారికి ఏ కేసులోనూ లీడ్ లభించలేదు.

# ప్రధాని బార్నియర్ రాజీనామా



పారిస్: ప్రధానమంత్రి రాజీనామాతో ఫ్రెంచ్ రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో మిచెల్ బార్నియార్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. మొత్తం 577 స్థానాలున్న పార్లమెంటులో 331 మంది సభ్యులు అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలపడంతో బార్నియర్‌కు ఘోర పరాభవం ఎదురైంది. ఫ్రాన్స్ చరిత్రలో అతి తక్కువ కాలం పాటు ప్రధానిగా ఉన్న వ్యక్తిగా బార్నియర్ నిలిచాడు. ఇప్పుడతని స్థానంలో కొత్త ప్రధానిని నియమించేందుకు అధ్యక్షుడు మాక్రాన్ కసరత్తు ప్రారంభించారు. సౌదీ అరేబియాలో పర్యటనను అర్థాంతరంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన బార్నియర్ శుక్రవారం తన రాజీనామా లేఖను అధ్యక్షుడి ఆమోదానికి పంపారు. బడ్జెట్‌లో సామాజిక భద్రతకు నిధుల కోత పెట్టే పలు పొదుపు చర్యలను ప్రభుత్వం ప్రతిపాదించడంతో అన్ని వైపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పార్లమెంటు ఆమోదంతో నిమిత్తం లేకుండా కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి బడ్జెట్ ఆమోదం పొందినట్లు ప్రభుత్వం ప్రకటించుకుంది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన రాడికల్ లెఫ్ట్, పచ్చి మితవాది మేరీ లీపెన్ నాయకత్వంలనో నేషనల్ ర్యాలీ పార్టీలు రెండూ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో ప్రభుత్వం పతనమైంది. ఇది బార్నియర్ ప్రభుత్వ వైఫల్యం మాత్రమే కాదు, అధ్యక్షుడు మాక్రాన్ వైఫ్యలం కూడా. అందుకే అధ్యక్షుడిగా మాక్రాన్ కూడా తప్పుకోవాలన్న డిమాండ్ ఊపందుకుంది. దేశ అభివృద్ధికి పెద్ద అడ్డంకి మాక్రానేనని రాడికల్ లెఫ్ట్ పార్టీ నాయకుడు మెథిల్డే పనోట్ అన్నారు. బార్నియర్ నిష్క్రమణ మాక్రాన్ ప్రభుత్వ దుర్బలత్వాన్ని తెలియజేస్తోంది. మాక్రాన్ మాత్రం తన పదవీ కాల పరిమితి పూర్తయ్యే దాకా గద్దె దిగే ప్రసక్తే లేదంటున్నారు. అధ్యక్షునిగా మాక్రాన్ పదవీ కాల పరిమితి 2025 సంవత్సరంలో ముగుస్తుంది. పార్లమెంటరీ మెజార్టీ లేకుండా ఎన్నికైన అతని ప్రభుత్వం బడ్జెట్‌ను ఆమోదించడానికి బలహీనమైన పొత్తులపై ఆధారపడింది. ఈ ఎత్తుగడ ఇప్పుడు బెడిసికొట్టింది.

# ఉక్రెయిన్ సంఘర్షణకు బైడెనే కారణం



2022లో అమెరికా జోక్యం ఉక్రెయిన్ వివాదానికి దారితీసిందని హంగేరియన్ ప్రధాని విక్టర్ ఓర్బన్ అన్నారు. వివాదానికి సంబంధించిన విధానంలో వాషింగ్టన్‌కు "కామన్‌సెన్స్ గానీ, సంయమనంగానీ లేవని" మాస్కో ఆరోపించిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ కొసుత్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓర్బన్ ఈ వివాదంలో అమెరికా నిర్ణయాత్మక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. "ఈ యుద్ధంలో ప్రధాన ఆటగాళ్లలో అమెరికా ఒకటి. అమెరికా లేకుండా అసలు ఈ యుద్ధం జరిగేదే కాదు. అమెరికా మద్దతు లేకుండా ఉక్రెయిన్ ప్రతిఘటించేది కాదు" అని మాగ్యార్ నెమ్ జెట్ వార్తా పత్రికను ఉటంకిస్తూ ప్రధాని అన్నారు. అధికారిక లెక్కల ప్రకారం, సెప్టెంబర్ 30 నాటికి వాషింగ్టన్ ఉక్రెయిన్ కోసం దాదాపు 183 బిలియన్ల సహాయాన్ని కేటాయించింది. ప్రస్తుత అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ సంఘర్షణ స్థాయిని పెంచాలనుకుంటున్నారని, అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ "శాంతి అనుకూలుడు" అని ఓర్బన్ అన్నారు. ఈ వారం ప్రారంభంలో, అమెరికా విదేశాంగ శాఖ కీవ్ కోసం 725 మిలియన్ల సహాయాన్ని ప్రకటించింది. ఇందులో ఎయిర్-డిఫెన్స్ సామర్థ్యాలు, రాకెట్ సిస్టమ్‌లు, ఫిరంగి దళాల కోసం ఆయుధాలు, ట్యాంక్ వ్యతిరేక ఆయుధాలు ఉన్నాయి. అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ఇటీవల కీవ్‌ను సైన్యంలో చేరేందుకు కనీస నిర్బంధ వయస్సును 25 ఏండ్ల నుంచి తగ్గించాలని పిలుపునిచ్చారు. దీనిని "భయంకరమైనది, ఎందుకంటే ఇంకా ఎక్కువ మంది ఉక్రేనియన్లు చనిపోతారు" అని ఓర్బన్ అభివర్ణించారు.అమెరికన్ విధానాలు మారడానికి ఇది సమయం ఎందుకంటే అవి "స్థిరమైనవి" అని ఓర్బన్ వాదించారు. హంగేరీ "ఈ యుద్ధాన్ని త్వరగా ముగించాలనే డోనాల్డ్ ట్రంప్ లక్ష్యం త్వరగా వాస్తవ రూపం దాల్చేలా గట్టిగా ఒత్తిడి చేస్తోంది" అని గురువారంనాడు హంగేరీ విదేశాంగ మంత్రి పీటర్ స్జిజార్టో అన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిని సాధించడంలో విఫలమైతే సమస్య నిత్యం తీవ్రతరమయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం




న్యూఢిల్లీ : ఢిల్లీ ఓటర్ల జాబితా నుండి భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజల ఓట్లను తొలగించి, ఓటు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకునే వారి ప్రాథమిక హక్కునిలాక్కోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని చెప్పారు. ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వం, ఎన్నికల సంఘం ప్రజల హక్కునిలాక్కుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. షహదారా ప్రాంతం నుండి 11,018 మంది ఓటర్ల పేర్లను తొలగించాల్సిందిగా బిజెపి దరఖాస్తు చేసిందని, వాటిలో 500 పేర్లపై క్రాస్ చెక్ చేసినపుడు 75 శాతం మంది ఆ ప్రాంతంలోనే నివసిస్తునట్లు తేలిందనిచెప్పారు. 2020 ఎన్నికల్లో షహదారా అసెంబ్లీ స్థానం నుండి ఆప్ నేత రామ్ నివాస్ గోయల్ బిజెపి నేత సంజరు గోయల్‌పై సుమారు 5,000 ఓట్ల తేడాతో విజయం సాధించారనికేజ్రీవాల్ గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గం నుండి 11,000 మంది ఓటర్లను తొలగించనున్నారని, వారిలో అధికశాతం మంది ఆప్ మద్దతుదారులేననితెలిపారు. ఒక నియోజకవర్గంలో ఆరు శాతం ఓట్లు తగ్గితే.. ఎన్నికలు నిర్వహించి ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. 2025లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకుగాను ఆప్ 62 స్థానాలను గెలుచుకోగా, బిజెపి ఎనిమిది స్థానాలకే పరిమితమైంది.



# యూన్ అధికారాల నిలిపివేత.. పాలక పార్టీ మద్దతు

సియోల్ : దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ రాజ్యాంగ అధికారాల నిలిపివేతకు పాలక కన్జర్వేటివ్ పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) చీఫ్ హన్ డాంగ్ హున్ శుక్రవారం మద్దతు తెలిపారు. యూన్ అధ్యక్ష బాధ్యతలు, అధికారాన్ని వెంటనే నిలిపివేయాల్సి వుందని పార్టీ సమావేశంలో పేర్కొన్నారు. యూన్ తిరిగి మార్షల్ లాను విధించేందుకు యత్నించడం వంటి విపరీత చర్యలకు దిగే ప్రమాదం ఉందని, ఇది పౌరులను ప్ర మాదంలో పడేస్తుందని అన్నారు. సైనిక చట్ట అమలు సమయంలో దేశ వ్యతిరేక కార్యకలాపాలు ఆరోపణల ఆధారంగా కొందరు కీలక నేతలను అరెస్ట్ చేసి, నిర్బంధించాల్సిందిగా యూన్ దేశ డిఫెన్స్ కౌంటర్‌ఇంటెలిజెన్స్ కమాండర్ (డిసిసి)ని ఆదేశించినట్లు తమకు నిఘా సమాచారం అందిందని హాన్ తెలిపారు. రిపబ్లిక్ ఆఫ్ కొరియా, దాని ప్రజలను రక్షించడానికి అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ అధికార బాధ్యతలను తక్షణమే నిలిపివేయడం అత్యవసరమని తాను నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మార్షల్ లా విధించడం రాజ్యాంగ విరుద్ధం అని గతంలో హాన్ వాదించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు ఇప్పటికే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. దీనిపై చర్చ అనంతరం శనివారం ఓటింగ్‌కు వెళ్లనుంది.

# 74ఏళ్ల వయసులో గుడ్డు పెట్టిన పక్షి

ప్రపంచంలోనే అత్యంత వయస్సు గల అడవి పక్షి(74) గుడ్డు పెట్టిందని అమెరికా జీవశాస్త్రవేత్తలు తెలిపారు. విస్డమ్ అనే పొడవాటి రెక్కలున్న సముద్రపక్షి. లేసన్ ఆల్బాట్రాస్, హవాయి ద్వీపసమూహం యొక్క వాయువ్య అంచున ఉన్న మిడ్‌వే అటోల్ నేషనల్ వైల్డ్‌లైఫ్ రెఫ్యూజ్‌కి తిరిగి వచ్చి గుడ్డు పెట్టిందని నిపుణులు అంచనా వేశారు. విజ్డమ్, తన జంట పక్షితో కలిసి 2006 నుండి గుడ్లు పెట్టడానికి, పొదుగడానికి పసిఫిక్ మహాసముద్రంలోని అటోల్‌కు తిరిగి వచ్చారు. ఇవి జీవితాంతం సహజీవనం చేస్తూ, సంవత్సరానికి ఒక గుడ్డు పెడతాయి. ఆల్బాట్రాస్ తల్లిదండ్రులు దాదాపు రెండు నెలల పాటు గుడ్డును పొదిగిస్తారు. పిల్లలు పొదిగిన ఐదు నుండి ఆరు నెలల తర్వాత సముద్రానికి ఎగురుతాయి. అవి వాటి జీవితంలో ఎక్కువ భాగం సముద్రం మీదుగా ఎగురుతూ, స్క్విడ్ మరియు చేపల గుడ్లను తింటారు. ఈ పక్షి చివరిగా 2021లో పొదిగినట్లు నిపుణులు తెలుపుతున్నారు.

# ‘మోడీ-అదాని భాయి భాయి’



న్యూఢిల్లీ: ‘మోడీ-అదాని భాయి భాయి’ అంటూ ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపిల నినాదాలతో పార్లమెంట్ ఆవరణ దద్దరిల్లింది. అదాని ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ జరిపించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు మార్చ్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఉభయ సభలు తిరిగి సమావేశం కావడానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష పార్టీ ఎంపిలు ‘మోడీ అదాని భాయి భాయి’ అని ఇంగ్లీష్‌లో రాసి ఉన్న బ్లాక్ మాస్క్‌లు ధరించి నిరసన తెలిపారు. చేతిలో ఎరుపు రంగులోని రాజ్యాంగ ప్రతిని పట్టుకొని పార్లమెంట్ పాత భవనం నుంచి పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వరకు మార్చ్ నిర్వహించారు. ధర్నాలో ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్, ఆర్‌జెడి, జెఎంఎం, డిఎంకె, ఎన్‌సిపి, ఆప్, ఐయుఎంఎల్, విసికె, కేరళ కాంగ్రెస్ తదితర పార్టీల ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ‘మోడీ %-% అదాని ఏక్ హై, మోడీ-అదాని భాయి భాయి’ అంటూ పెద్దపెట్టున నినదించారు. ఈ మార్చ్ ముగింపులో భాగంగా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. అదాని వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అదానిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదాని వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చించేందుకు మోడీ సర్కార్ భయపడుతోందని ప్రియాంక గాంధీ అన్నారు. ఇలాంటి పరిస్థితి అసలు ఎందుకు వచ్చిందని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఫెంగల్ తుపాను సాయంగా తమిళనాడుకు రూ.944 కోట్లు

న్యూఢిల్లీ: ఫెంగల్ తుపాను కారణంగా దెబ్బ తిన్న తమిళనాడుకు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి రూ.944 కోట్లు విడుదలజేయడానికి కేంద్ర హోం మంత్రిత్వశాఖ శుక్రవారం ఆమోదం తెలిపింది. దీనిని రెండు విడతలుగా అందజేయనున్నట్లు ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. కేంద్ర బృందం నుండి మదింపు నివేదికలను స్వీకరించిన తర్వాత జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి నుండి అదనపు నిధులు ఇచ్చే విషయం పరిశీలిస్తామని హోం శాఖ హామీ ఇచ్చింది. కేరళలో వయనాడ్ బాధితులకు కేంద్రం ఇప్పటికీ ఒక్క పైసా కూడా సాయం అందజేయకపోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వివక్ష ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఫెంగల్ నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, తమిళనాడుకు యుద్ధ ప్రాతిపదికన సహాయం ప్రకటించాలని కేంద్రాన్ని ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) డిమాండ్ చేసింది. ఇటీవల ఫెంగల్ తుపాను కారణంగా తమిళనాడు నాడులో జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ఆ రాష్ట్రానికి యుద్ధ ప్రాతిపదికన సహాయం ప్రకటించాలని కేంద్రాన్ని ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఫెంగల్ కారణంగా తమిళనాడులో ఇప్పటి వరకూ 24 మంది మరణించారని, ఎనిమిది జిల్లాల్లో 3 లక్షలకు పైగా ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు. మొత్తంగా ఆరు లక్షలకు పైగా ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపింది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు, విద్యుత్ సరఫరాకు తీవ్రనష్టం వాటిల్లిందని పేర్కొంది. సుమారు కోటిన్నర మంది తుపాను బారినపడ్డారని, అనేక మంది జీవనోపాధి దెబ్బతిందని తెలిపింది. కేంద్రం తక్షణమే సాయం అందించాలని కోరింది. తుపాను బాధిత గ్రామాల్లో ప్రజలకు ఎఐకెఎస్ వలంటీర్లు సహాయం చేస్తున్నారని తెలిపింది.

# అమెరికాలో భారీ భూకంపం



కాలిఫోర్నియా: అమెరికాలోని కాలిఫోర్నియా తీర ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. అమెరికా కాలమానం ప్రకారం.. గురువారం ఉదయం 10.44 గంటలకు ఈ ప్రకృతి విపత్తు చోటు చేసుకున్నది. భూకంప తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై ఏడుగా నమోదైంది. ఫెర్న్‌డెల్ పట్టణంలో భూకంప కేంద్రం నమోదయినట్టు అమెరికా జియోగ్రఫికల్ సర్వే విభాగం వెల్లడించింది. భారీ భూకంపం రావడంతో అమెరికా సునామీ కేంద్రం ముందస్తు చర్యగా సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత కాసేపటికే అధికారులు దానిని ఉపసంహరించుకున్నారు. భూకంప ప్రభావంతో పెట్రోలియా, స్కాటియా, కాబ్ తదితర ప్రాంతాల్లో శక్తిమంతమైన ప్రకంపనలు నమోదయ్యాయి. అయితే, దీని ప్రభావంతో ఏర్పడిన ప్రాణ, ఆస్తి నష్టాల సమాచారం తెలియాల్సి ఉంది. ఉత్తర దిశలో వచ్చిన భూప్రకంపనలు దక్షిణ ప్రాంతంలోని శాన్‌ఫ్రాన్సిస్కో వరకు వచ్చాయంటే తీవ్రత అర్థం చేసుకోవచ్చు. భూకంపంతో భవనాల్లోని ప్రజలు ఆందోళనతో భయభ్రాంతులకు లోనయ్యారు. భూకంపం ఆగిన తర్వాత కూడా ప్రకంపనలు వచ్చాయి.



# క్యాప్సికమ్ ప్రయోజనాలు తెలుసా?

క్యాప్సికం లో ఉండే గుణాలు కీళ్ల నొప్పులను నియంత్రించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే క్యాప్సైసిన్ యూరిక్ యాసిడ్ ను నియంత్రించేందుకు ఎంతగానో సహాయపడుతుంది. అంతేకాకుండా అనేక రకాల సమస్యలను తగ్గించేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. క్యాప్సికం తినాలంటే.. చాలా మంది వెనుకడుగు వేస్తుంటారు. కానీ, క్యాప్సికమ్‌లో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోతారు. ఇందులో శరీరానికి అవసరమయ్యే విటమిన్లు యాంటీ ఆక్సిడెంట్లు అధిక మోతాదులో లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..ఇందులో విటమిన్ సి కూడా అధికంగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా శరీరాన్ని రక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. క్యాప్సికమ్ తినటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..క్యాప్సికమ్ లో విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఐరన్ లోపాన్ని తగ్గిస్తుంది. రక్తహీనతను కూడా నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి క్యాప్సికమ్ చక్కగా ఉపయోగపడుతుంది. క్యాప్సికమ్ లో ఉబకాయాన్ని కరిగించే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. క్యాప్సికంలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. క్యాప్సికం లో ఉండే గుణాలు కీళ్ల నొప్పులను నియంత్రించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే క్యాప్సైసిన్ యూరిక్ యాసిడ్ ను నియంత్రించేందుకు ఎంతగానో సహాయపడుతుంది. అంతేకాకుండా అనేక రకాల సమస్యలను తగ్గించేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. కంటి ఆరోగ్యానికి క్యాప్సికమ్ ఎక్కువగా పనిచేస్తుంది. క్యాప్సికమ్ లో లుటిన్, జియాక్సంతిన్ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. క్యాప్సికంలో ఉంటే బీటా కెరోటిన్ కళ్ళ ఆరోగ్యానికి చాలా మంచిది. కంటి చూపును మెరుగుపరచడమే కాకుండా అన్ని రకాల కంటి సమస్యలను తగ్గించేందుకు ఎంతగానో సహాయపడుతుంది.

# మొలకెత్తిన మెంతులు రోజూ గుప్పెడు తినండి చాలు



ప్రతి వంటింట్లోనూ మెంతులు తప్పనిసరిగా ఉంటాయి. కొన్ని ప్రత్యేక వంటకాల్లో తప్పనిసరిగా మెంతుల్ని వాడుతుంటారు. ఇవి ఆ వంటకు చక్కటి రుచిని తెస్తాయి. అయితే.. వీటిలోని ఔషధ గుణాలు ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. మెంతుల్లో ఫోలిక్ యాసిడ్, రాగి, పొటాషియం, ఐరన్, కాల్షియం, రైబోఫ్లావిన్, మాంగనీసుతోపాటు.. విటమిన్లు ఎ, బి6, సి, కె వంటి పోషకాలెన్నో మెండుగా ఉంటాయని చెబుతున్నారు. అయితే.. మెంతులను మొలకెత్తాక తీసుకుంటే రెట్టింపు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. మొలకెత్తిన మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉండేలా చేస్తాయి.. మధుమేహం బాధితులు రోజు మొలకెత్తిన మెంతులు తీసుకుంటే డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, మెంతులు రక్తంప్రవాహంలోకి గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడదల చేస్తుంది. దీంతో, బ్లడ్ షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరగవు. మొలకెత్తిన మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉండేలా చేస్తాయి.. మధుమేహం బాధితులు రోజు మొలకెత్తిన మెంతులు తీసుకుంటే డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, మెంతులు రక్తంప్రవాహంలోకి గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడదల చేస్తుంది. దీంతో, బ్లడ్ షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరగవు. మెంతుల్ని మొలకలుగా చేసుకుని తీసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే.. మొలకెత్తిన మెంతులలో ఫ్లేవనాయిడ్స్, ఆల్కలాయిడ్స్, టానిన్లు సమృద్ధిగా ఉంటాయి. మెంతుల మొలకలను తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ స్థాయిలు మెరుగుపడతాయి. మొలకెత్తిన మెంతుల్లోని పోషకాలు మీ కండరాలు, కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. మొలకెత్తిన మెంతులలో శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్లు మెండుగా ఉంటాయి. ఇందులోని గెలాక్టోమన్నన్.. మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. అలాగే వీటిలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ ఏర్పడకుండా రక్షిస్తాయి, ఫ్రీ రాడికల్స్‌తోనూ పోరాడతాయి. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారికి మొలకెత్తిన మెంతులు దివ్యౌషధంగా పనిచేస్తాయి. మొలకెత్తిన మెంతి గింజలలో జీర్ణక్రియకు సహాయపడే ఎంజైమ్?లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం ద్వారా కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలను దూరం చేస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన మెంతుల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్‌ను అదుపు చేస్తుంది. అధిక కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలోనూ సహాయపడుతుంది. ఇవి గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# వీటిని తింటే జన్మలో క్యాన్సర్ రాదట..



పొలాల్లో.. రోడ్ల పక్కన.. ఎక్కడపడితే అక్కడ కనిపించే రేగు పళ్లు మన చిన్న తనంలో తిన్న జ్ఞాపకాలు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి. అయితే వీటిని ఏవో పిచ్చిపళ్లు అనుకుని లైట్ తీసుకుంటే చాలానే నష్టపోతారు. ఎందుకంటే వీటిల్లో పోషకాలు కోట్లు ఖర్చుపెట్టినా దక్కవు మరి.. ఈ పండ్లు గుర్తుపట్టారా? వీటిని తింటే జన్మలో క్యాన్సర్ రాదట.. బోర్ ఫ్రూట్, బేర్ ఫ్రూట్, బుగూరి ఫ్రూట్ ఇలా రకరకాల పేర్లతో పిలిచే పండు.. అదేదో కాదు అదే.. మన పల్లెల్లో కనిపించే రేగిపండు. రేగిపళు తలచుకోగానే మన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకువస్తాయి. ముఖ్యంగా శీతాకాలంలో మార్కెట్‌లో ఇవి అందుబాటులోకి వస్తాయి. ఈ పండు రంగు, ఆకారం చూస్తే ఎవరికైనా నోరు ఊరాల్సిందే. రేగిపళ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో విటమిన్ ఎ, సి, మినరల్ న్యూట్రీషియన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కండరాలు, నాడీ వ్యవస్థ, చర్మానికి అవసరమైన అనేక పోషకాలు అందిస్తుంది. రేగిపళ్లలో పొటాషియం, ఫాస్పరస్, మాంగనీస్, ఐరన్, జింక్ వంటి పోషకాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇందులోని ఐరన్ కంటెంట్ హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఇంకా వీటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. రేగిపళ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మానికి మరింత మెరుపును అందించడంలో సహాయపడుతుంది. మొటిమల నుండి కూడా రక్షిస్తుంది. ఈ పండులో ఉండే కాల్షియం, ఫాస్పరస్ కంటెంట్ ఎముకలను పటిష్టం చేయడానికి ఉపయోగపడుతుంది. అలాగే ఈ పండ్లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ ఫైటోకెమికల్స్, పాలీశాకరైడ్స్, ఫ్లేవనాయిడ్స్, సపోనిన్‌లు కూడా ఉంటాయి. ఇవి మంచి నిద్రకు సహాయపడతాయి. అంతే కాకుండా ఇందులో బ్లడ్ షుగర్ తగ్గించే గుణాలు ఉన్నందున మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మేలు చేస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారు వీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. రేగిపళ్లు ఆస్టియో ఆర్థరైటిస్‌ను నివారిస్తుంది. ఈ పండ్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాకుండా రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది గుండె ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ పండును పేస్ట్‌గా చేసి చర్మానికి అప్లై చేయడం వల్ల గాయం మానడంతో పాటు చర్మం మృదువుగా మారుతుంది. అలాగే ఈ పండులో ఉండే యాంటీమైక్రోబయల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరుకు సహాయపడుతుంది.



# థైరాయిడ్ సమస్యకు పరిష్కారం ఇలా చేయండి

ఈమధ్య కాలంలో చెడు ఆహారపు అలవాట్లు జీవనశలిలో మార్పుల కారణంగా థైరాయిడ్ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఈ సమస్య ఉన్నవారు వివిధ రకాల మెడిసిన్స్ వాడితే సమస్య తగ్గుతుంది. కానీ ఇలాంటి మెడిసిన్ ఖర్చు లేకుండా థైరాయిడ్ సమస్యలకు చెక్ పెట్టే మంచి సొల్యూషన్ ఒకటి ఉంది. అదే కొత్తిమీర... నయా పైసా ఖర్చు లేకుండా థైరాయిడ్ సమస్యకు కొత్తిమీర ద్వారా పరిష్కారం ఎలా అనుకుంటున్నారా..? మెడ భాగంలో బటర్ ఫ్లై ఆకారంలో ఉండే థైరాయిడ్ గ్రంథి అనేక శారీరక విధులకు కీలకంగా పనిచేస్తుంది. మెట్టబోలిజంను ఇంప్రూవ్ చేయడంలో ఎనర్జీ లెవెల్స్ కంట్రోల్ చేయడంలో పాటు మిగతా శరీరా అవయవాళ్ళ పనితీరులో కీ రోల్ పోషిస్తుంది. అందుకే ఈ థైరాయిడ్ గ్రంధికి ఏమైనా అయితే ఓవరాల్ హెల్త్‌పై ఎఫెక్ట్ పడుతుంది. థైరాయిడ్ హార్మోన్‌ని రిలీజ్ చేసే ఈ గ్రంధి సరిగా పనిచేయకపోతే హైపోథైరాయిడిజం సమస్యకు దారితీస్తుంది. ఈ థైరాయిడ్ సమస్యకు పరిష్కారం కోసం చాలామంది వివిధ రకాల మెడిసిన్స్ ఎప్పటికప్పుడు వాడుతూనే ఉంటారు. కానీ పెద్ద ఖర్చ లేకున్నా కేవలం కొత్తిమీర ద్వారా థైరాయిడ్ సమస్యకు చెక్ పెట్టొచ్చని నిపుణులు చెప్తున్నారు. వంటలో గార్నిష్ చేయడానికి కొత్తిమీర ఎక్కువగా వాడుతుంటాం. ఇది వంటలకు స్పెషల్ ఫ్లేవర్ అందించడంతోపాటు హెల్త్‌కి బెనిఫిట్స్ అందిస్తుంది కూడా. దీనిలో కీలకమైన విటమిన్లు.. ఐరన్, మెగ్నీషియం, పొటాషియం ఉంటాయి. థైరాయిడ్ హార్మోన్ లెవెల్స్ బ్యాలెన్స్ చేయడంలో ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అందుకే థైరాయిడ్ సమస్యకు కొత్తిమీర పవర్ఫుల్ రెమిడీగా పనిచేస్తుంది. కొత్తిమీరను వివిధ రకాలుగా డైట్లో చేర్చుకోవచ్చు. రెగ్యులర్‌గా చేసే వంటల్లో యాడ్ చేసుకుంటే ప్రయోజనం ఉంటుంది. అయితే కూరల్లో మిగతా మసాలాలు కూడా ఉంటాయి కాబట్టి అవి కొత్తిమీర ప్రభావాన్ని కాస్త తగ్గించే అవకాశం లేకపోలేదు. అందుకే కొత్తిమీర బెనిఫిట్స్ నేరుగా పొందేందుకు కొన్ని టిప్స్ పాటించాలి. కొత్తిమీర పేస్టుతో మంచి ప్రయోజనాలు పొందవచ్చు. కొత్తిమీర పేస్టుని గోరువెచ్చని నీటిలో కలిపి తాగాలి. ప్రతిరోజు ఈ డ్రింక్ ఓ గ్లాస్ తాగితే థైరాయిడ్ ఆరోగ్యం బాగుపడుతుంది. కొత్తిమీరతో చాయ్ చేసుకుంటే థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర ఆకులను నీటిలో వేసి మరిగించి చల్లారిన తర్వాత వడగట్టి తాగవచ్చు. కొత్తిమీర ఆకులకు బదులుగా వాటి విత్తనాలు తింటే అవే బెనిఫిట్స్ పొందవచ్చు. ఓ నెలపాటు ఇలా చేస్తే మరిన్ని ప్రయోజనాలు అందుతాయి ఎలాంటి మెడికల్ ఖర్చు లేకుండా సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా సింపుల్‌గా థైరాయిడ్ సమస్యకు చెప్పే సొల్యూషన్ ఇదని నిపుణులు సూచిస్తున్నారు.

# అరటి, బొప్పాయిని కలిపి తింటున్నారా..?

అలాంటి వారు కొన్ని నియమాలను తప్పక తెలుసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే, కొన్ని రకాల పండ్లను కొన్నింటితో కలిపి తినకూడదు. అలా తింటే ఆరోగ్యం కాదు.. అనారోగ్యం తప్పదంటున్నారు నిపుణులు. అలాంటి వాటిలో అరటి పండు, బొప్పాయి కూడా ఉన్నాయి. పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయనే విషయం మనందరికీ తెలిసిందే. ప్రతి రోజు ఏదో ఒక పూట పండ్లు తినడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు అందంగా కూడా ఉండొచ్చునని డాక్టర్లు కూడా చెబుతుంటారు. అయితే, చాలా మంది కొన్ని రకాల పండ్లను కలిపి ఫ్రూట్ సలాడ్స్ రూపంలో చేసుకుని తింటుంటారు. అలాంటి వారు కొన్ని నియమాలను తప్పక తెలుసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే, కొన్ని రకాల పండ్లను కొన్నింటితో కలిపి తినకూడదు. అలా తింటే ఆరోగ్యం కాదు.. అనారోగ్యం తప్పదంటున్నారు నిపుణులు. అలాంటి వాటిలో అరటి పండు, బొప్పాయి కూడా ఉన్నాయి.అన్ని రకాల పండ్లు వాటి స్వంత స్వభావం కలిగి ఉంటాయి. విభిన్న స్వభావం గల రెండు రకాల పండ్లను కలిపి తినడం వల్ల అవి ఆరోగ్యానికి హాని చేస్తాయంటున్నారు నిపుణులు. . ఆయుర్వేదం ప్రకారం అరటి, బొప్పాయి పండు కలిపి తినడం ప్రమాదకరం అంటున్నారు. గుండె, పొట్ట ఆరోగ్యానికి అరటిపండు ఎంతో మేలు చేస్తుంది. బొప్పాయి పండు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొలెస్ట్రాల్, మధుమేహానికి మేలు చేస్తుంది. ఈ రెండు పండ్లను విడివిడిగా తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. కానీ కలిపి తినడం వల్ల శరీరానికి హాని చేస్తుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.



ఆయుర్వేదం ప్రకారం, అరటిపండు శరీరాన్ని చల్లబరుస్తుంది. బొప్పాయి శరీరాన్ని వేడి చేస్తుంది. ఈ రెండు పదార్థాలను కలిపి తింటే జీర్ణశక్తి క్షీణించి తలనొప్పి, వాంతులు, తల తిరగడం, అలర్జీ, అజీర్ణం వంటి సమస్యలు రావచ్చు అంటున్నారు నిపుణులు. ఆస్తమా లేదా శ్వాస సమస్యలు ఉన్నవారు బొప్పాయి తినకూడదని చెబుతున్నారు. బొప్పాయి తినడం వల్ల అలర్జీ వస్తుంది. అంతే కాకుండా మొటిమలు, దురద వంటి చర్మ సమస్యలు ఉన్నవారు కూడా బొప్పాయి తినకూడదని చెబుతున్నారు.

# ఖాళీ కడుపుతో ఈ ఆకులను తింటే ఎన్ని లాభాలో

అంతే కాదు ఖాళీ కడుపుతో జామ ఆకులను తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. శరీరంలో అధికంగా పేరుకున్న కొవ్వును కరిగించడంలోనూ జామాకు రసం అద్భుతంగా పనిచేస్తుంది. జామపండ్లు ఆరోగ్యానికి ఎంత మంచివో అందరికీ తెలిసిందే..అలాంటి జామపండ్లు మాత్రమే కాదు.. జామ ఆకుల్లోనూ అలాంటి పోషకాలే పుష్కలంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో శరీరానికి అవసరమైన ఫైబర్‌తో పాటు విటమిన్ A సమృద్ధిగా లభిస్తుంది. దీంతో పాటు ఈ ఆకుల్లో విటమిన్



C, ఫోలిక్ యాసిడ్, పొటాషియం, కాపర్, మాంగనీస్ కూడా ఉన్నాయి. ఇన్ని పోషకాలు నిండివున్న జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల బాడీకి బోలెడు లాభాలు కలుగుతాయంటున్నారు నిపుణులు. ఆ లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జామ ఆకుల్లో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. అంతేకాదు, ఉదయాన్నే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ మొదలైన కడుపు సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ప్రతిరోజూ ఉదయం జామ ఆకులను నమలండి.

జామ ఆకుల్లో చాలా బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. శరీరంలోని షుగర్‌ని తగ్గిస్తుంది.. అంతే కాదు ఖాళీ కడుపుతో జామ ఆకులను తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. శరీరంలో అధికంగా పేరుకున్న కొవ్వును కరిగించడంలోనూ జామాకు రసం అద్భుతంగా పనిచేస్తుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332